



www.aksharamtelugudaily.com

# సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 29 డిసెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 268 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## ఏసీబీ వలకు చిక్కిన అవినీతి చేప లంచం తీసుకుంటూ పట్టుబడ్డ డిప్యూటీ తహశీల్దార్





# నాయకా సెలవిక

**ఆర్థిక సంస్కర్త మన్మోహన్‌సింగ్‌కు అంతిమ వీడ్కోలు**

**యమున ఒడ్డున లాంఛనాలతో అంత్యక్రియలు**

**చితికి నిప్పంటించిన పెద్ద కుమార్తె ఉపిందర్ సింగ్**

**రాష్ట్రపతి, ప్రధాని, సోనియా, రాహుల్ నివాళి**

**శ్మశానవాటికలో అంత్యక్రియలపై కాంగ్రెస్ అభ్యంతరం**

**స్మారకానికి స్థలమిస్తాం.. రాజకీయం తగదు: కేంద్రం**



**న్యూఢిల్లీ , డిసెంబర్ 28 (అక్షరం న్యూస్)**

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు యావత్ భారతావని కన్నీటి నివాళులర్పించింది. దేశ ఆర్థిక సంస్కర్తకు శనివారం ఉదయం ఢిల్లీలో యమునానది ఒడ్డున ఉన్న నిగమ్ బోధ్ ఘాట్‌లో కేంద్ర ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ వీడ్కోలు పలికారు. మన్మోహన్‌సింగ్ చితికి ఆయన పెద్ద కుమార్తె ఉపిందర్‌సింగ్ నిప్పంటించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, స్పీకర్ ఓంబిర్లా, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్, త్రివిధ దళాల అధిపతులు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య సహా పలు రాష్ట్రాల సీఎంలు మన్మోహన్ అంత్యక్రియలకు హాజరై నివాళు లర్పించారు. ఆర్మీ ఫిరంగి వాహనంలో

మిగతా 2లో..

## మన్మోహన్‌సింగ్ మద్దతు లేకుంటే హైదరాబాద్
# మెట్రో లేదు..





**న్యూఢిల్లీ , డిసెంబర్ 28 (అక్షరం న్యూస్)**

హైదరాబాద్ మెట్రోపై ఎన్నో విమర్శలు వచ్చినా.. పీపీపీ విధానమే సరైనదని, ఈ పద్ధతిని కొనసాగిస్తూ అంతర్జాతీయ టెండర్లకు వెళ్లండని అప్పట్లో నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్( ప్రోత్సహిస్తూ తమకు మద్దతుగా నిలిచారని హైదరాబాద్ మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. ఆయన మద్దతు లేకుంటే ప్రపంచ చరిత్రలో ఒక అరుదైన పీపీపీ మెట్రో ప్రాజెక్టుగా హైదరాబాద్ మెట్రో అవతరించేది కాదని, ఆయనకు హైదరాబాద్ నగరవాసులు ఎప్పటికీ రుణపడి ఉంటారన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతికి ఒక ప్రకటనలో ఎన్వీఎస్ రెడ్డి సంతాపం తెలిపా

మిగతా 2లో..

## ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో కేటీఆర్‌కు
# మరో షాక్..



**హైదరాబాద్, డిసెంబర్ 28 (అక్షరం న్యూస్)**

ఫార్ములా-ఈ కార్ రేసింగ్ కేసు లో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ కు ఈడీ నోటీసులు జారీ చేసింది. 7 జనవరి, 2025న తమ ఎదుట విచారణకు హాజరు కావాలని ఈడీ నోటీసుల్లో తెలిపింది. సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ హెచ్‌ఎమ్ డీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్‌ఎన్ రెడ్డి కి సైతం ఈడీ నోటీసులు అందచేసింది. వారిద్దరినీ జనవరి 2, 3 తేదీల్లో విచారణకు రావాలని చెప్పింది. ఏసీబీ ఎఫ్ఐఆర్ ఆధారంగా పీఎంఎల్‌ఏ కింద వారిని ఈడీ విచారణ చేయనుంది. ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో వీరంతా పెమా నిబంధనలు ఉల్లంఘించినట్లు ఈడీ ఇప్పటికే గుర్తించింది.

మిగతా 2లో..

## అక్రమ నిర్మాణాలపై హైడ్రా
# మరింత దూకుడు



**హైదరాబాద్, డిసెంబర్ 28 (అక్షరం న్యూస్)**

కొత్త సంవత్సరంలో హైడ్రా మరింత దూకుడు పెంచుతుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. కూల్చివేతలు ఆగలేదు.. ఇంకా ఉంటాయని స్పష్టంచేశారు. చెరువుల హద్దులపై గ్రౌండ్ వర్క్ జరుగుతోందని అన్నారు. స్పష్టత రాగానే హైడ్రా యాక్టివ్‌గా ఉంటుందని తెలిపారు. చెరువులను అభివృద్ధి చేస్తూ.. అక్రమ నిర్మాణాలు కూల్చేస్తామని స్పష్టం చేశారు. %ఖీూ% నిర్ధారణ అనంతరం అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని చెప్పారు. ఇందుకోసం 15 హైడ్రా బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. భాగ్యనగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుందని తేల్చిచెప్పారు. అక్రమ నిర్మాణాలపై ప్రజల్లో అవగాహన కల్పించామని తెలిపారు.

మిగతా 2లో..

## కవిత తెగ హడావుడి
# చేస్తున్నారు

**మీ నాయకత్వం వారికి అవసరమా**



2లో..

# ఏడాదిలో సాధించిన అద్భుత విజయం.

## మంత్రి కోమటిరెడ్డి హర్షం



రీజినల్ రింగ్ రోడ్డు టెండర్ల ప్రక్రియ మొదలు కావడంతో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగర విస్తరణకు మార్గం సుగమమైందని రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఇది తెలంగాణ రాష్ట్ర చరిత్రలో సువర్ణక్షరాలతో లిఖించే రోజు అని వ్యాఖ్యానించారు. 4 ప్యాకేజీలుగా హైదరాబాద్ ఉత్తర భాగం రీజినల్ రింగ్ రోడ్డు పనులకు జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాధికార సంస్థ నోటిఫికేషన్ విడుదల చేయడం కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం సాధించిన విజయమని పేర్కొన్నారు. ఇది కేవలం ఏడాది వ్యవధిలో సాధించిన అద్భుతమని ఆయన స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ, నా కృషికి దక్కిన ఫలితం ఆర్‌ఆర్‌ఆర్ టెండర్లు అని వెల్లడించారు. ఆర్‌ఆర్‌ఆర్ తెలంగాణ బిడ్డల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మందుబాబులకు
# గుడ్ న్యూస్..!



**హైదరాబాద్, డిసెంబర్ 28 (అక్షరం న్యూస్)**

మందుబాబులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. కొత్త సంవత్సల వేడుకల సందర్భంగా మద్యం అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు డిసెంబర్ 31న తెలంగాణలో మద్యం షాపుల్ని అర్ధరాత్రి వరకూ తెరిచి ఉంచేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. మద్యం షాపులతో పాటు బార్లు, రెస్టారెంట్లు కూడా అర్ధరాత్రి వరకూ తెరిచి ఉంచనున్నారు.మరోవైపు కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలు, కార్యక్రమాలకు కూడా రేవంత్ సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే పార్టీలు, పబ్బుల్లో డ్రగ్స్ వాడకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు షరతు విధించింది.

మిగతా 2లో..

# నాయకా సెలవిక

ఏఐసీసీ కార్యాలయం నుంచి మన్మోహన్ భౌతికకాయాన్ని నిగమ్ బోధ్ ఘాట్‌కు అంతిమయాత్రగా తీసుకొచ్చారు. అనంతరం 21 తుపాకులతో త్రివిధ దళాల సైనిక వందనం ఇచ్చాయి. మన్మోహన్ భార్య గురుశరణ్ కౌర్, పెద్ద కుమార్తె ఉపిందర్ సింగ్ , రెండో కుమార్తె దమన్ సింగ్, మూడో కుమార్తె అమృత్ సింగ్ నిగంబోధ్ ఘాట్ వద్ద అంత్యక్రియల్లో పాల్గొన్నారు. తన చివరి ప్రయాణంలోనూ డాక్టర్ మన్మోహన్‌సింగ్ తనకు ఇష్టమైన నీలి రంగు తలపాగా ధరించేలా ఏర్పాట్లు చేశారు. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నామ్‌గ్యాల్ వాంగ్‌చుక్ సహా పలువురు విదేశీ నేతలు సైతం అంత్యక్రియలకు హాజరయ్యారు. సిక్కు మత సంప్రదాయాల ప్రకారం ప్రార్థనలు నిర్వహించిన అనంతరం చితిని పేర్చి పార్థివదేహాన్ని దహనం చేశారు.

ఏఐసీసీలో పార్థివదేహం

మన్మోహన్ గురువారం రాత్రి మృతి చెందగా శుక్రవారం ఆయన నివాసంలో పార్థివ దేహాన్ని ఉంచారు. శనివారం ఉదయం గురుద్వార్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, సుమారు 9 గంటలకు కాంగ్రెస్ ప్రధాన కార్యాలయానికి తీసుకొచ్చారు. అక్కడ మన్మోహన్‌సింగ్ భౌతిక కాయానికి కాంగ్రెస్ నేతలు ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంక సహా కాంగ్రెస్ నేతలు, అభిమానుల నివాళుల తర్వాత 10 గంటలకు అంతిమయాత్రను ప్రారంభించారు. రాహుల్‌గాంధీ మన్మోహన్ పాడెను మోశారు. పార్థివదేహంతో పాటు అదే వాహనంలో నిగమ్ ఘాట్‌కు వెళ్లారు. అదే వాహనంలో సీఎం రేవంత్ రెడ్డి సైతం ఉన్నారు. రాహుల్‌గాంధీ స్వయంగా రేవంత్‌రెడ్డిని పిలిచి పక్కనే కూర్చోబెట్టుకున్నారు. మన్మోహన్‌సింగ్‌కు నివాళులర్పించిన వారిలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, దామోదర రాజ నరసింహ, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ నేతలు మల్లు రవి, బలరాం నాయక్, అనిల్ కుమార్ యాదవ్, సర్వే సత్యనారాయణ, కేవీపీ రామచంద్రరావు, బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, వద్దిరాజు రవిచంద్ర, కేఆర్ సురేష్ రెడ్డి, దామోదర్ రావు, మాజీ ఎంపీ యలమంచిలి శివాజీ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్, బీజేపీ మాటల యుద్ధం

అంతిమ సంస్కారం, స్మారక స్థూపంపై కాంగ్రెస్, బీజేపీల మధ్య మాటల యుద్ధం జరిగింది. ప్రపంచ ప్రఖ్యాతి గడించిన మన్మోహన్‌ను బీజేపీ సర్కారు అవమానించిందని కాంగ్రెస్ ఆరోపించింది. ఆయన బతికున్నంత కాలం ఎప్పుడైనా గౌరవించారా? అంటూ బీజేపీ ఎదురు దాడికి దిగింది. స్మారక నిర్మాణం చేపట్టేందుకు వీలున్న స్థలంలోనే మన్మోహన్‌సింగ్ అంత్యక్రియలు నిర్వహించాలని కాంగ్రెస్ కోరింది. ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే శుక్రవారం ఉదయం ప్రధాని మోదీతో ఫోన్‌లో ఈ విషయం మాట్లాడారు. ఆ తర్వాత లేఖ రాశారు. మాజీ ప్రధానులు, రాజనీతిజ్ఞులకు అంత్యక్రియలు నిర్వహించిన ప్రదేశంలోనే స్మారకాలు ఏర్పాటు చేయడం దేశంలో సంప్రదాయంగా వస్తోందని లేఖలో పేర్కొన్నారు. ఖర్గే లేఖపై కేంద్ర హోంశాఖ వివరణ ఇచ్చింది. మన్మోహన్ స్మారకం కోసం ప్రభుత్వం స్థలం కేటాయిస్తుందని తెలిపింది. స్మారకం నిర్మాణం కోసం ట్రస్టును ఏర్పాటు చేయాల్సి ఉంటుందని వెల్లడించింది. కేంద్రం స్పందించిన తీరుపై కాంగ్రెస్ అసహనం వ్యక్తం చేసింది. మరోవైపు, మన్మోహన్ మరణంపై కాంగ్రెస్ రాజకీయాలు చేస్తోందని బీజేపీ జాతీయ నేత సుధాన్షు త్రివేది మండిపడ్డారు. ఇదిలా ఉండగా, మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ మరణించినప్పుడు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) కనీసం సంతాప సభ నిర్వహించలేదని ఆయన కుమార్తె శర్మిష్ఠ ముఖర్జీ మండిపడ్డారు. మన్మోహన్‌కు స్మారకం నిర్మించాలని ఖర్గే మోదీకి ప్రతిపాదన చేసిన నేపథ్యంలో శర్మిష్ఠ ఈ మేరకు 'ఎక్స్'లో స్పందించారు. '2020 ఆగస్టులో నాన్న చనిపోయినప్పుడు కాంగ్రెస్ నాయకత్వం కనీసం సంతాపం తెలిపేందుకు సీబ్ల్యూసీ సమావేశాన్ని ఏర్పాటు చేయలేదు' అని శర్మిష్ఠ పేర్కొన్నారు.

కేంద్రం అవమానించింది: రాహుల్‌గాంధీ

మన్మోహన్‌ను కేంద్రం అవమానించిందని రాహుల్ ఆరోపించారు. "మన్మోహన్ భారతదేశానికి ముద్దుబిడ్డ. ఆయన హయాంలో దేశం ఎంతో అభివృద్ధి చెందింది. ఆర్థిక రంగంలో దేశం అద్భుతంగా ఎదగడంలో మన్మోహన్ సేవలు వెలకట్టలేనివి. అటువంటి గొప్ప మనిషిని ఎన్డీఏ ప్రభుత్వం అవమానించింది. ఇప్పటివరకు దేశానికి ప్రధానులుగా చేసిన వారికి అంత్యక్రియలు అధికారిక శ్మశాన వాటికలో జరిగేవి. దీనివల్ల ప్రధానుల అంతిమ సంస్కారాల్లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ ఎటువంటి ఇబ్బంది ఉండేది కాదు. మరి మన్మోహన్ సింగ్ విషయంలో మాత్రం ఢిల్లీలోని నిగమ్ బోధ్ ఘాట్‌లో నిర్వహించారు. అది ముమ్మాటికీ మన్మోహన్‌ను అవమానించడమే" అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై హైడ్రా మరింత దూకుడు

2024 జూలై 19వ తేదీన హైడ్రా ఆవిర్భవించిందని అన్నారు. హైడ్రా 5 నెలల పని తీరు, వచ్చే ఏడాది కార్యాచరణను ప్రకటిస్తున్నామని రంగనాథ్ తెలిపారు. ఇవాళ(శనివారం) హైడ్రా కార్యాలయంలో రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. %ూ==% లోపల.. 2050 కిలోమీటర్ల పరిధి.. తెలంగాణలో 33 శాతం హైడ్రా పరిధిలోకి వస్తుందని స్పష్టం చేశారు. హైడ్రా ఇప్పటికే 200 ఎకరాల భూమిని కాపాడిందని గుర్తుచేశారు.

ఇప్పటివరకు 8 చెరువులు, 12 పార్కులను కాపాడామని అన్నారు. %ఖీూ%, బఫర్ జోన్‌లపై ప్రజల్లో అవగాహన పెరిగిందని రంగనాథ్ పేర్కొన్నారు. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. కొత్తగా 1025 చెరువుల హద్దులను ఏర్పాటు చేస్తున్నామని రంగనాథ్ చెప్పారు. హైదరాబాద్‌లో హైడ్రా సమాచారం చేరవేయడం కోసం ఓ %ఖీవీ% రేడియో ప్రారంభిస్తామని తెలిపారు. జూలై 19వ తేదీకు ముందు తర్వాత అక్రమ కట్టడాలను శాటిలైట్ ఇమేజ్ ద్వారా గుర్తిస్తున్నామని అన్నారు. అక్రమ నిర్మాణాలు కూల్చివేయడమే హైడ్రా పని కాదని.. 12 చెరువులను పునరుద్ధరణ చేస్తున్నామని చెప్పారు.డీఆర్ఎఫ్‌లో 72 టీమ్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. %ూ==% వరకు డీఆర్ఎఫ్ పని చేస్తుందన్నారు. కొంత మంది హైడ్రాపై అసత్య ప్రచారం చేస్తున్నారు.. దానిని ఖండిస్తున్నామని రంగనాథ్ అన్నారు.

ఎఫ్‌టీఎల్ నిర్ధారణ..

"హైడ్రా ఏర్పడి దాదాపు 5 నెలలు దాటింది. ఐదు నెలల అనుభవాలు, వచ్చే ఏడాది రూట్ మ్యాప్ సిద్ధం చేశాం. %ూ==% వరకు హైడ్రా పరిధి ఉంది. జీహెచ్ఎంసీ చట్టం కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అధికారులను కేటాయించింది. 200 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించాం. 12 చెరువులు, 8 పార్కులను అన్యాక్రాంతం కాకుండా హైడ్రా కాపాడింది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌పై ప్రజల్లో అవగాహన పెరిగింది.1095 చెరువుల్లో వచ్చే ఏడాది ఎఫ్‌టీఎల్ నిర్ధారణ చేస్తాం. సాంకేతిక పరిజ్ఞానం, డాటాతో ఎఫ్‌టీఎల్ నిర్ధారణ చేస్తాం. ఎఫ్‌టీఎల్‌ను పారదర్శకంగా చేయడం మా బాధ్యత. శాటిలైట్ ఇమేజ్‌తో అత్యంత రెజల్యూషన్ ఉన్న డేటా తీసుకుంటున్నాం. 2006 నుంచి 2023 వరకు ఏరియల్ డ్రోన్స్‌తో తీసిన ఫొటోలను కూడా ఎఫ్‌టీఎల్ నిర్ధారణ కోసం తీసుకుంటున్నాం. ఎఫ్‌టీఎల్ మారడానికి గల కారణాలు స్పష్టంగా తెలుస్తుంది. శాస్త్రీయమైన పద్ధతుల్లోనే ఎఫ్‌టీఎల్ నిర్ధారణ జరుగుతుంది. నాలాలపై కిర్లోస్కర్ కంపెనీ చేసిన స్టడీని తీసుకుంటున్నాం. 5800 ఫిర్యాదులు హైడ్రాకు అందాయి. అనధికారిక నిర్మాణాలకు సంబంధించి 27 పురపారక సంఘాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి" అని రంగనాథ్ పేర్కొన్నారు.

ఆక్రమణలపై చర్యలు..

"27 పురపాలక సంఘాలపై కూడా మాకు అధికారం ఉంది. శాటిలైట్ ఇమేజ్‌ల ద్వారా ఆక్రమణలను గుర్తిస్తున్నాం. భవన నిర్మాణ వ్యర్థాల డంపింగ్‌పై కూడా దృష్టి పెట్టాం. 2025లో జియో ఫెన్సింగ్ సర్వే చేస్తాం. 12 చెరువుల పునరుద్ధరణకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాం. త్వరలోనే 72 డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులోకి వస్తాయి. నాగోల్‌లో ఉన్న డీఆర్ఎఫ్ కేంద్రాన్ని బలోపేతం చేస్తాం. త్వరలోనే నగరంలో మరో డాప్లర్ వెదర్ రాడార్ రాబోతుంది. వెదర్ డాటాను విశ్లేషించేందుకు హైడ్రాలో ఒక టీంను ఏర్పాటు చేస్తున్నాం. హైడ్రాకు త్వరలో ఒక ఎఫ్ఎం ఛానల్‌కు ప్రయత్నిస్తున్నాం. హైడ్రా వల్ల ప్రజల్లో భూములు, ఇల్లు క్రయవిక్రయాలపై అవగాహన పెరుగుతుంది. నగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుంది. జూలై తర్వాత అనధికారికంగా, వ్యాపార వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించేవాటిపై చర్యలు తప్పవు. వచ్చే ఏడాది నుంచి ప్రతి సోమవారం గ్రీవెన్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. ఎఫ్‌టీఎల్‌లో ఉన్న షెడ్లపై ప్రజలెవరు అద్దెకు తీసుకోవద్దు. ప్రజలు ఇచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరిస్తున్నాం" అని రంగనాథ్ వెల్లడించారు.

# ప్రతి పనిలోనూ విశ్వకర్మలు కీలకం..

పథకాన్ని ప్రవేశపెట్టారని ఆయన గుర్తు చేశారు. విశ్వకర్మలు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

రాష్ట్రంలో 25లక్షల జనాభ కలిగి ఉన్న విశ్వకర్మలు కులవృత్తులపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. తెలంగాణ వస్తే కులవృత్తులకు తోడ్పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తారని ఆశపడ్డారని తొమ్మిదేళ్ల కాలంలో పాలకులు విశ్వకర్మల అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేయకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. జగన్నాథం మాట్లాడుతూ విశ్వకర్మ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని కోరారు.

55 సంవత్సరాలు నిండిన వృత్తి కళాకారులకు రూ.5వేల పించన్ ఇవ్వాలని కోరారు. ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.10లక్షలు ఇవ్వాలన్నారు. రాజకీయంగా నామినేటెడ్ పదవులు ఇవ్వాలన్నారు. బ్యాంకు గ్యారెంటీ లేకుండా రూ.25లక్షల వరకు వ్యక్తిగత రుణం ఇప్పించాలని కోరారు. రాష్ట్ర రాజధానిలో కేటాయించిన 5ఎకరాల స్థలంలో రూ. 200కోట్లతో అన్ని వసతులతో విశ్వకర్మ భవనాన్ని నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. సెప్టెంబర్ 17న విశ్వకర్మ జ యంతి సందర్భంగా ప్రతిభకనబర్చిన విశ్వకర్మ చేతి వృత్తిదారులకు గౌరవ పురస్కారాలు ఇవ్వాలన్నారు.

ఈసందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు రాధాధీరజ్‌రెడ్డి, పవన్‌కుమార్, విశ్వకర్మ మహాసభ జాతీయ అధ్యక్షుడు చెడ్డిలాల్‌శర్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలేషకుమార్, ప్రధాన కార్యదర్శి దినేష్ బాయ్‌శర్మ, ఉపాధ్యక్షుడు ఎంఎం శర్మ, నాయకులు మనోరంజన్, రాజశేఖర్, కృష్ణగంజ్, సూర్యనారాయణ, గులాబ్‌శర్మ, చెన్నయ్యచారి, లింగాచారి, మురళీధర్‌చారి పాల్గొన్నారు.

# ఫార్ములా ఈ రేసింగ్ కేసులో కీలక పరిణామం

హైదరాబాద్, డిసెంబర్ 28: ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులోని వివరాలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి ఏసీబీ అందజేసింది. ఈ కేసుకు సంబంధించి ఆర్థిక శాఖ రికార్డ్స్, హెచ్ఎండీఏ చెల్లింపుల వివరాలు, హెచ్ఎండీఏ చేసుకున్న ఒప్పంద పత్రాలతో పాటు ఎఫ్ఐఆర్‌ను ఈడీకీ ఏసీబీ అందజేసింది. అలాగే ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో హైకోర్టులో ఏసీబీ కౌంటర్ దాఖలు చేసింది. కౌంటర్‌లో కీలక అంశాలను ఏసీబీ ప్రస్తావించింది. ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగించడంతో పాటు నేరపూరిత దుష్ప్రవర్తనకు కేటీఆర్ పాల్పడ్డారని కౌంటర్లో ఏసీబీ పేర్కొంది. కేబినెట్ నిర్ణయం, ఆర్థిక శాఖ అనుమతి లేకుండానే చెల్లింపులు చేయాలని అధికారులపై కేటీఆర్ ఒత్తిడి చేశారని.. అనుమతులు లేకుండా విదేశీ సంస్థకు రూ.55 కోట్లు బదిలీ చేశారని తెలిపారు. దీని వలన హెచ్ఎండీఏకు రూ.8 కోట్లు అదనపు భారం పడిందని... అసంబద్ధమైన కారణాలు చూపి కేసును కొట్టివేయాలని అడగడం దర్యాప్తును అడ్డుకోవడమే అని వెల్లడించింది. కేటీఆర్ వేసిన పిటిషన్‌కు విచారణ అర్హత లేదని ఏసీబీ కౌంటర్‌లో పేర్కొంది. అధికారుల నుంచి అనుమతి పొందిన తర్వాతనే కేటీఆర్‌పైన ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ఏసీబీ తెలిపింది.

రాజకీయ కక్షతోనో, అధికారులపై ఒత్తిళ్లతోనూ కేసు నమోదు చేశామనడం సరైనది కాదని వెల్లడించింది. మున్సిపల్ శాఖ ఒప్పందాలు కుదుర్చుకున్నప్పుడు బిజినెస్ రూల్స్‌ను ఉల్లంఘించారని తెలిపింది. ఎఫ్ఈఓకు చెల్లింపులు జరపాలని స్వయంగా కేటీఆర్ వెల్లడించినట్లు తానే చెప్పారని.. ఎఫ్ఐఆర్ నమోదు ప్రక్రియ ఆలస్యం అయినందున కేసు కొట్టివేయాలని కోరడం సరైంది కాదని ఏసీబీ తెలిపింది. తీవ్రమైన అభియోగాలు ఉన్నప్పుడు ప్రాథమిక విచారణ లేకుండానే కేసు నమోదు చేయవచ్చన్న సుప్రీంకోర్టు ఆదేశాలున్నాయన్న కౌంటర్‌లో ఏసీబీ పేర్కొంది.

మరోవైపు ఈకేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఈడీ నోటీసులు జారీ చేసింది. జనవరి 7 విచారణకు రావాల్సిందిగా ఈడీ నోటీసుల్లో పేర్కొంది. అలాగే ఈ కేసులో ఏ2గా ఉన్న ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా ఉన్న హెచ్ఎమ్ డీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి కూడా ఈడీ నోటీసులు పంపింది. వారిని జనవరి 2,3 తేదీల్లో తమ ముందుకు విచారణకు హాజరుకావాల్సింది ఈడీ నోటీసుల్లో తెలిపింది. మరోవైపు ఈ కేసుకు సంబంధించి కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌పై నిన్న(శుక్రవారం) హైకోర్టులో విచారణకు రాగా.. డిసెంబర్ 31 వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దని న్యాయస్థానం ఆదేశించింది. అలాగే కేటీఆర్ నాట్ టు అరెస్ట్ ఆదేశాలను ఎత్తివేయాలని ఏసీబీ పిటిషన్ వేయగా.. కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా కేటీఆర్, రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.



### ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో కేటీఆర్‌కు

# మరో షాక్..

ఎఫ్ఈవోకు నగదు బదిలీతోపాటు ఆర్థిక అవకతవకలు జరిగినట్లు ఈడీ అనుమానం వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలోనే వారికి నోటీసులు ఇచ్చి విచారణకు రావాలని ఆదేశించింది.

ఏసీబీ కౌంటర్ అఫిడవిట్..

ఫార్ములా–ఈ కార్ రేస్ వ్యవహారంలో ఏసీబీ కౌంటర్ అఫిడవిట్‌ను నిన్న(గురువారం) హైకోర్టు ముందుంచింది. ఈ సందర్భంగా మంత్రి హోదాలో కేటీఆర్ చేసిన తప్పులు, సచివాలయ బిజినెస్ రూల్స్ ఉల్లంఘన, ఆర్థిక శాఖను బేఖాతర్ చేసిన వైనాన్ని హైకోర్టు ముందుంచింది. విదేశీ కరెన్సీ సహా అనేక ఉల్లంఘనలకు కేటీఆర్ పాల్పడ్డారని తెలిపింది. సచివాలయ బిజినెస్ రూల్స్ 9, 11 ప్రకారం నిర్ణీత మొత్తం కన్నా ఎక్కువగా ఏ శాఖ అయినా ఖర్చు చేయాల్సి వస్తే ఆర్థిక శాఖ అనుమతి తీసుకోవాలని తెలిపింది.

మంత్రివర్గం అనుమతి తర్వాతే ఆర్థిక శాఖ సైతం నిధులను విడుదల చేయాలని ఏసీబీ వెల్లడించింది. ఈ నిబంధనలన్నీ కేటీఆర్ తుంగలో తొక్కారని హైకోర్టుకు ఏసీబీ వివరించింది. విచారణ అనంతరం కేటీఆర్‌ను డిసెంబర్ 31 వరకూ అరెస్టు చేయొద్దని ఏసీబీకి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే ఈ కేసు విషయమై హైకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. ఒకవేళ డిసెంబర్ 31 లోపు క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేస్తే నోటీసులు ఇవ్వకుండానే ఆయన్ని ఏసీబీ అరెస్టు చేసే అవకాశం ఉంటుంది.

# కవిత తెగ హడావుడి చేస్తున్నారు

**హైదరాబాద్, డిసెంబర్ 28 (అక్షరం న్యూస్)**

బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెగ హడావిడి చేస్తున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. బీసీలతో అసలు కవితకు ఏం సంబంధమని ప్రశ్నించారు. బీసీలపైన మొసలి కన్నీరు, కపట ప్రేమ కవిత చూపిస్తోందని మండిపడ్డారు. బీసీల గురించి ఆమె పోరాడాల్సిన అవసరం ఏముందని అడిగారు. సమస్యల పరిష్కారం కోసం పోరాడే శక్తి బీసీలకు ఉందని.. బీసీ నాయకత్వంలో సమస్యలను పరిష్కరించుకుంటామని అన్నారు. "కల్వకుంట్ల కవిత నాయకత్వంలో బీసీల సమస్యలను పరిష్కరించుకొనే కర్మ మాకు పట్టలేదు" అంటూ వ్యాఖ్యలు చేశారు. కవిత నాయకత్వం బీసీలకు అవసరం లేదన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు బీసీల గురించి ఏనాడైనా కవిత మాట్లాడారా? అని నిలదీశారు. దేశానికి కులగణనలో తెలంగాణ రోల్ మోడల్‌గా మారిందని తెలిపారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడమే ధ్యేయంగా కులగణన జరిగిందన్నారు. రాహుల్ గాంధీ సూచనలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన చేపట్టారని తెలిపారు.

## ఆ బిల్లులు విడుదల చేయాలి... హరీష్‌రావు షాకింగ్ కామెంట్స్

సిద్దిపేట జిల్లా: మెస్ చార్జీలు విడుదల చేయడంలో రేవంత్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 4 నెలల మెస్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని.. వాటిని ఎప్పుడు విడుదల చేస్తారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ మాటలు కోటలు దాటుతున్నావి.. చేతలు గడప దాటడం లేదని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చెప్పిన మాటలకే దిక్కు లేదు..మెస్ చార్జీలు ఇంకా ఎందుకు పెంచడంలేదని ప్రశ్నించారు. విద్యార్థులకు పెంచిన మెస్ చార్జీలను రేవంత్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి వద్ద ఉన్న శాఖలో విలువ లేదన్నారు. ముఖ్యమంత్రి మాటలు ఉత్తుత్తి మాటలని.. అమలు కావడం లేదని హరీష్‌రావు విమర్శించారు.

సిద్దిపేట నాసర్‌పురాలోని రెసిడెన్షియల్ బ్రిడ్జ్ పాఠశాలలో ఇవాళ(శనివారం) విద్యార్థులకు హరీష్‌రావు దుప్పట్లు పంపిణీ చేశారు. పవనసుత యూత్ సేవా సమితి ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ చేశారు. రాష్ట్రంలో ఉన్న యూత్ , ఎన్. జి.ఓలు ఏదో ఒక స్కూల్‌ను దత్తత తీసుకుని సేవా చేయాలని పిలుపునిచ్చారు. నవంబర్ వరకు రేవంత్ ప్రభుత్వం మెస్ ఛార్జీలు ఇవ్వాలని కోరారు. కాస్మొటిక్ చార్జీలు రూ. 200కు పెంచాలని డిమాండ్ చేశారు. పీఎం అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌కు కేంద్ర ప్రభుత్వం డబ్బులు ఇచ్చిన..రాష్ట్ర ప్రభుత్వం ఇంకా నిధులు ఎందుకు విడుదల చేయడం లేదని నిలదీశారు. సీఎం రేవంత్‌రెడ్డి అన్ని అబద్ధాలే చెబుతున్నారు..1వ తేదీన జీతాలు రావడం లేదు..10వ తేదీన మాత్రమే వస్తున్నాయని అన్నారు. ఉద్యోగులను సెస్పెండ్ చేయడం కాదు..ముఖ్యమంత్రినే సెస్పెండ్ చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి వద్ద ఉన్న శాఖలపై రివ్యూ చేసుకోవాలని హరీష్‌రావు హితవు పలికారు.

అంతకుముందు.. సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాలలో వికాస తరంగిణి ఆధ్వర్యంలో వేద భవన్‌లో జరిగిన శ్రీ గోదాదేవి కళ్యాణం, శ్రీ సుదర్శన యాగంలో హరీష్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. వికాస్ తరంగిణికి ప్రభుత్వం తరుపున ఎకరం స్థలం ఇచ్చి బిల్డింగ్ నిర్మించింది ఒక సిద్దిపేటలోనే అని తెలిపారు. నిధులు కేటాయించాలంటే రాష్ట్రంలో అధికారంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేతిలో లేకపోవడంతో కొంత ఇబ్బంది అవుతుందన్నారు. త్వరలోనే సిద్దిపేట కోమటి చెరువు వద్ద తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో రూ. 10 కోట్లతో వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మిస్తామని హరీష్‌రావు తెలిపారు.

## మన్మోహన్‌సింగ్ మద్దతు లేకుంటే హైదరాబాద్ మెట్రో లేదు..

**హైదరాబాద్, డిసెంబర్ 28 (అక్షరం న్యూస్)**

అప్పటి ప్రధానిగా ఉన్న డాక్టర్ మన్మోహన్‌సింగ్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా కొనసాగిన డాక్టర్ మాంటెక్‌సింగ్ అహ్లువాలియా, కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఎస్.జైపాల్‌రెడ్డిల ప్రోద్బలంతో నాటి సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి(%ూ =ఖయిఖంవఎష్ఘుతీ =వఎఎవ%) ఆదేశాలతో తాము మెట్రోరైల్‌ను పీపీపీ విధానంలో రూపొందించామన్నారు. దీనిని మన్మోహన్‌సింగ్ అభినందించారని ఎన్వీఎస్ రెడ్డి గుర్తుచేశారు.

హైదరాబాద్ మెట్రోలో విజయవంతమైన పీపీపీ బిడ్డింగ్ విధానంపై అప్పటి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ మాంటెక్‌సింగ్ అహ్లువాలియాకు తాను లేఖ ద్వారా వివరించగా.. దానిపై మన్మోహన్‌సింగ్ హైదరాబాద్ మెట్రో ఒక దిక్సూచిగా నిలుస్తుందని, దేశంలో ఇతర ప్రాజెక్టులు కూడా ఈ విధానాన్ని అనుసరించాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. మేటాస్ వైఫ ల్యం ఉదంతంతో అనేకమంది హైదరాబాద్ మెట్రోపై విమర్శలు గుప్పించినా.. ఇదే సరైన విధానమంటూ మెట్రో పీపీపీ విధానానికి మద్దతుగా నిలిచారని తెలిపారు.

## ఏసీబీ వలకు చిక్కిన అవినీతి చేప లంచం తీసుకుంటూ పట్టుబడ్డ డిప్యూటీ తహశీల్దార్

శంకరపట్నం, డిసెంబర్ 28 రెవెన్యూ శాఖలో మరో అవినీతి చేప ఏసీబీ అధికారులకు చిక్కింది. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల డిప్యూటీ తహశీల్దార్ మల్లేశం రూ. 6వేల లంచం తీసుకుంటు–ండగా శనివారం ఏసీబీ అధికారులు వల పన్ని పట్టు–కున్నారు. ఓ వ్యక్తి దగ్గర నుంచి నాలా కన్వర్షన్ కోసం అనుమతులు కోరగా, డీటీ మల్లేశం లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితులు చేసేది ఏమీ లేక ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. పథకం ప్రకారం ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో ఏసీబీ అధికారులు డిప్యూటీ తహసిల్దార్ మల్లేశం లంచం తీసుకుంటుండగా, రెడ్ హ్యాండెడ్ గా పట్టు–కున్నారు. డీటీని అదుపులోకి తీసుకొని విచారణ కొనసాగిస్తున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన..జిల్లా యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి



**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 28 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండల పరిధిలోని నూతనకల్ ఎస్టి కాలనీ చెందిన చిలమర్తి ప్రభు కుమార్ – శిరీష ల వివాహ మహోత్సవం వేడుక వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట నూతనకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్యాణపు వెంకటయ్య, తోట శ్రీకాంత్, షేక్ కృష్ణ, శంకర్, వంశీ, కిన్నెర శ్రీను, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్, బుజ్జిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు ధిక్కరణ కేసులో...రఘునాథపల్లి ఎస్ఐ నరేష్ కు వారం రోజుల జైలు శిక్ష రూ.50 వేల జరిమానా

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)డిసెంబరు 28:**

రఘునాథపల్లి ఎస్ఐగా పని చేస్తున్న డి.నరేష్ కు వారం రోజుల జైలు శిక్షతో పాటు రూ.50వేల జరిమానా విధిస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. గతంలో జనగామ జిల్లా తరిగొప్పుల ఎస్ఐగా డి. నరేష్ పని చేస్తున్నప్పుడు కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా ఓ వ్యక్తిని అరెస్టు చేశాడు. ధాన్యం అమ్మకాల విషయంలో తరిగొప్పులా పోలీస్ స్టేషన్ లో గొలుసు నర్సయ్యపై 11 ఫిబ్రవరి 2023న కేసు నమోదయింది. దీంతో నర్సయ్య హైకోర్టును ఆశ్రయించాడు,దీనిపై విచారించిన హైకోర్టు, సీఆర్పీసీ సెక్షన్ 41ఏ కింద నోటీసులు జారీ చేసి చట్టప్రకారం దర్యాప్తు చేయాలని ఎస్ఐని ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ నోటీసులు జారీ చేసిన ఆరు రోజుల తర్వాత 17 ఫిబ్రవరి 2013న నర్సయ్యను ఎస్ఐ నరేష్ అరెస్టు చేసి రిమాండ్ కు పంపాడు. దీంతో నర్సయ్య దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్ పై జస్టిస్ కే. సురేందర్ విచారణ చేపట్టి ఎస్ఐ డి.నరేష్ కు వారం రోజుల జైలు శిక్షతో పాటు బాధితుడికి పరిహారం కింద రూ.50 వేలు చెల్లించాలని ఆదేశిస్తూ శుక్రవారం తీర్పు వెలువరించారు. హైకోర్టు జారీ చేసిన నోటీస్ ఎస్ఐ నరేష్ కు అందలేదని, నోటీసును నర్సయ్య సైతం ఎస్ఐ దృష్టికి తీసుక రాకపోవడం వల్లనే అరెస్టు చేసినట్లు తెలుస్తుంది. రఘునాథపల్లి ఎస్ఐ డి. నరేష్ కుహైకోర్టు జైలు శిక్షతో పాటు రూ.50 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించిన విషయం దావానంలా వ్యాపించడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

## కన్నెగంటి నగేష్ ని పరామర్శించిన వైరా మండల కాంగ్రెస్ నాయకులు..




**ఖమ్మం/ వైరా డిసెంబర్ 28 (అక్షరంన్యూస్)**

వైరా మున్సిపాలిటీ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కన్నెగంటి నగేష్ ఇటీవల కాలంలో బైక్ స్కిడ్ కింద పడి కాలుకు గాయమై ఖమ్మం ప్రభుత్వ హాస్పటల్ నందు చికిత్స పొందుతున్నారు. వారిని పరామర్శించి డాక్టర్ ని కలిసి ఆరోగ్య విషయాలు తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, బోళ్ళ గంగారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, తెళ్ళూరి వీరయ్య, నేదునూరి చిన్న కోటయ్య, భూక్యా అంజి, వైకుంఠం తదితరులు పాల్గొన్నారు...

## రూ.95 లక్షల టాటా ఏఐయూ బీమా చెక్కు పంపిణీ చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి..

### వైరాకు చెందిన లబ్ధిదారురాలికి అందజేత..
### టాటా సంస్థ సేవలను కొనియాడిన రామసహాయం ..




**ఖమ్మం/వైరా డిసెంబర్ 28 (అక్షరంన్యూస్)**

ఖమ్మం:వైరాకు చెందిన చెరుకుపల్లి సీతయ్య అనే ఓ ప్రైవేటు చిరుద్యోగి అక్టోబర్ నెలలో తన ఇంటి వద్ద ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై.. చనిపోగా అతడి కుటుంబానికి టాటా ఏఐయూ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన బీమా చెక్కును ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అందజేశారు. జెడ్పీ సెంటర్లో గల టాటా ఏఐయూ కార్యాలయానికి ఎంపీ రఘురాం రెడ్డి శనివారం వెళ్లి.. కంపెనీ ఉద్యోగులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తో కలిసి రూ. 95 లక్షల చెక్కును మృతుడి భార్య చెరుకుపల్లి శైలజకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ..టాటా కంపెనీ వారు ఇంత పెద్ద మొత్తంలో బీమా అందించి..బాధిత కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమని అన్నారు.

రతన్ టాటాకు ఎంపీ నివాళి..

ప్రముఖ వ్యాపార దిగ్గజం రతన్ టాటా జయంతి సందర్భంగా..టాటా ఏఐయూ ఆఫీసులో టాటా చిత్రపటానికి ఎంపీ రామసహాయం పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. టాటా సంస్థ అంటే.. ప్రజలకు ఎనలేని నమ్మకం అని అన్నారు. వ్యాపారం, దాతృత్వంలో సాటి లేరని తెలిపారు. టాటా ట్రస్ట్ ద్వారా.. దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఇదే నమ్మకాన్ని, వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఉద్యోగులను కోరారు. ఈ కార్యక్రమంలో టాటా ఏఐయూ ఉన్నతాధికారి సురభి ముకుంద రామ, కాంగ్రెస్ నాయకులు స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, ఇతర అధికారులు, ఉద్యోగులు శ్వేత, వి.వినోద్ కుమార్, దేవరపు రమేష్, ఉప్పలయ్య, వరప్రసాద్, నాగేందర్ రెడ్డి,
s. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# శాఖల కు మంచి పేరు తెచ్చి పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి..



**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 28 (అక్షరంన్యూస్)**



డాక్టర్ బి.రవీంద్ర నాయక్ తెలంగాణ వైద్య ఆరోగ్య సంచాలకులు ఖమ్మం జిల్లా లో మామిళ్లగూడెం అర్బన్ హెల్త్ సెంటర్ ను సందర్శించారు. మొదటిగా అర్బన్ హెల్త్ సెంటర్ అన్ని గదులను చూసి, ఫార్మసీ లో గల బిన్ కార్డ్స్, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి మందుల వివరాలను, రోజు వారి రోగులకు ఇచ్చే మందుల వివరాలను, ఔషది ద్వారా ఇండెంట్ మరియు రోగులకు సరిపడా మందులను, అవుట్ పేషెంట్ రిజిస్టర్ ప్రకారం బ్యాలెన్స్ చెక్ చేశారు. స్టోర్ మైంటైన్ సంతృప్తి వ్యక్తం చేసి, ల్యాబ్ ను పరిశీలించి
ఏ ఏ పరీక్షలు చేస్తున్నారు అడిగి రిజిస్టర్ చెక్ చేశారు. అలాగే టీ హబ్ కు శాంపిల్ పంపిస్తున్నారా అని అడిగారు. రిజిస్టర్లను పరిశీలించి సంతకం చేసి, బెడ్ లను పరిశీలించి పేషెంట్ తో మాట్లాడారు. అనంతరం జిల్లా ప్రోగ్రాం అధికారులు, అర్బన్ హెల్త్ సిబ్బంది తో రివ్యూ మీటింగ్ నిర్వహించి మాట్లాడుతూ, వైద్యాధికారి, స్టాఫ్ నర్స్, ఫార్మాసిస్ట్ ల్యాబ్ టెక్నీషియన్ మరియు డి ఈ ఓ ల విధులు,ఏ విధమైన
సేవలు అందిస్తున్నారో అడిగి అవుట్ రిచ్ సెషన్స్ నందు జరిగే సేవలను పరిశీలించి తగు సూచనలు చేశారు. తదనంతరం మాతా శిశు సంక్షేమంలో
ఎర్లీ రిజిస్ట్రేషన్, ఏ ఎన్ సి చెకప్, అనేమియా గుర్తింపు తగు సేవలు బర్త్ ప్లాన్ గురించి చేసిన సేవలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్డేట్ చేసే విధానం ప్రోగ్రాం అధికారి ని అడిగి అన్ని ఇండికేటర్లలో జిల్లా ను ముందుంచాలని చెప్పారు. అలాగే వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం, అసంక్రమణ వ్యాధుల కార్యక్రమంలో గల (9)కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో నిబద్దత తో అమలు జరిపి ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని చెప్పారు. సంక్రమణ వ్యాదుల పట్ల నిబద్దత తో సేవలు అందించాలని, టీ బి ని అరికట్టడంలో సిబ్బంది నివారణ కార్యక్రమాలు జరిపి, ప్రతి ఇంటికి వెళ్లి అన్ని కార్యక్రమాల పై అవగాహన కల్పించాలని సూచించారు.
ప్రతి కార్యక్రమం విజయవంతం కావాలంటే ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్
(ఐ ఈ సి ) ఎంతో ముఖ్యమని దీని ద్వారా ప్రజలలోకి ప్రతి కార్యక్రమాన్ని తీసుకొని వెళ్లి అమలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయని అభిప్రాయపడ్డారు. అలాగే ప్రతి పిహెచ్ లో
బయో మెడికల్ వేస్టేజ్, శానిటేషన్ కార్యక్రమాలు అమలు చేయాలని,ఆసుపత్రి కాన్పులు పెంచాలని, ఆలోపటికి యాక్ట్ నిబంధనలు పాటించే విదంగా ప్రైవేట్ ఆసుపత్రులు నడపాలని, పేద ప్రజలకు వైద్యం అందేవిదంగా ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలు ప్రకారం నడపాలని చెప్పారు. ముఖ్యంగా ఫైర్ సేఫ్టీ విధానాలను అమర్చాలని చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖ లో ప్రతి ఉద్యోగి తమకు నిర్దేశించిన పనిని చేయటంలో అలసత్వం ప్రదర్శించారాదనీ వైద్యులు, సిబ్బంది మంచిగా పని చేసి జిల్లాకు, శాఖకు మంచి పేరు తెచ్చి పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి కళావతి బాయి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సైదులు, డాక్టర్ చందునాయక్, డాక్టర్ రామారావు, డాక్టర్ వెంకటరమణ, డెమో సాంబశివరెడ్డి, యూపీహెచ్ వైద్యులు డాక్టర్ చైతన్య మరియు సిబ్బంది పాల్గిన్నారు

## ప్రజా ఉద్యమాలను బలపరచండి

### సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు.



**ఖమ్మం/వైరా డిసెంబర్ 28 (అక్షరంన్యూస్)**

ప్రజల పక్షాన పోరాడుతున్న సిపిఐ(ఎం) పార్టీ ప్రజా ఉద్యమాలను ప్రజలు, శ్రేయోభిలాషులు బలపరిచి అన్ని విధాలుగా పార్టీ విస్తరణకు సహకరించాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు కోరారు. శనివారం సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సమావేశం
వైరా బోడెపూడి వెంకటేశ్వరరావు భవానంలో తాళ్లపల్లి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి నున్నా నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ వైరా నియోజకవర్గం పరిధిలో ప్రజా సమస్యలపై పోడు రైతులు, కార్మికులు, మహిళలు అన్ని వర్గాల ప్రజల పక్షాన సిపిఎం పోరాడిందని చెప్పారు. భవిష్యత్తు ఉద్యమ పోరాటాలు కోసం ప్రజలు అన్ని విధాలుగా సిపిఎం పార్టీకి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జనవరి మూడో వారంలో జరిగే పార్టీ రాష్ట్ర మహాసభల విజయవంతం కోసం అందరూ సహకరించాలని కోరారు. అనంతరం సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజల సమస్యలు ముఖ్యమైన వాటిపై పోరాటాల రూపకల్పన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జనవరి మొదటి వారం నుంచి డివిజన్ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని ప్రజలు ఆదరించాలని కోరారు. కార్యక్రమ రూపకల్పన కోసం జనవరి రెండోవ తేదీన వైరా డివిజన్ పార్టీ శ్రేణులతో వర్క్ షాప్ ఏన్కూరు మండల కేంద్రంలో జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, కొండబోయిన నాగేశ్వరావు, దుగ్గి కృష్ణ, పార్టీ మండలాల కార్యదర్శులు చింతనిప్పు చలపతిరావు, దొంతబోయిన నాగేశ్వరావు, చెరుకుమల్లి కుటుంబరావు, కే.నరేంద్ర, బాణాల శ్రీనివాసరావు, అంబటి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ సాధించిన కంచనపల్లి యువకుడు

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)**



దృఢ సంకల్పంతో ఉన్నత విద్యనభ్యసించి అత్యుత్తమ స్థాయికి గ్రామీణ ప్రాం తానికి చెందిన జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం కంచనపల్లి గ్రామానికి చెందిన లడే సోమాజీ ఎదిగి డాక్టరేట్ సాధిం చాడు. కంచనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని దొనబండకు చెందిన లడే కొమురయ్య–మోతమ్మ దంపతుల కుమారుడు లడే సోమాజీ సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు కాలినడకన వెళ్లి 10వ తరగతి వరకు చదువుకున్నాడు. పార్ట్ టైం ఉద్యోగం చేస్తూ జనగామ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ బైపీసీలో కళాశాల టాపర్ గా నిలిచాడు. ఖైరతాబాద్ న్యూ గవర్నమెంట్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశాడు. వరంగల్ ఎన్ఐటీలో కెమిస్ట్రీ మాస్టర్ డిగ్రీ పూర్తి చేశాడు. అనంతరం రాజస్థాన్ రాష్ట్రంలోని మేవార్ విశ్వవిద్యాలయంలో కెమిస్ట్రీలో పిహెచ్ఎ పూర్తి చేయడంతో పాటు విశ్వవిద్యాలయం వైస్ చాన్సర్ అశోక్ కుమార్ గాడియా చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నాడు. గ్రామీణ స్థాయి
నుండి డాక్టరేట్ పట్టా అందుకునే స్థాయికి ఎదిగి లడే సోమాజీ ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలువడం అభినందనీయమని పలువు కొనియాడారు.

## అయ్యప్ప స్వాములు జాగ్రత్తగా శబరిమల యాత్రను పూర్తి చేసుకోవాలి

### -కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్

**రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 28/ అక్షరం న్యూస్:**

అయ్యప్ప స్వామి కరుణ,కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు.శనివారం కార్పొరేషన్ హనుమాన్ సన్నిధానం నుంచి అయ్యప్ప స్వాములు శబరిమలై యాత్రకు గురుస్వాములు నరహరి,వేణుగోపాల ఆధ్వర్యంలో తరలి వెళ్లారు.ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై స్వాములకు వీడ్కోలు పలికారు.అనంతరం కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ మాట్లాడుతూ..స్వాములు మండలం పాటు దీక్షలు చేపట్టి శబరిమలై యాత్రకు వెళ్ళడం సంతోషంగా ఉందని అన్నారు.స్వాములు జాగ్రత్తగా వెళ్లి తిరిగి రావాలని స్వామిని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జగదీష్ గురుస్వామి,మల్లేష్ గురు స్వామి,మహేష్ గురు స్వామి,సన్నిధానం స్వాములు తదితరులు పాల్గొన్నారు.



## కార్పొరేట్ ఉద్యోగులు. సామాజిక సేవకులు.

### వింటర్ బ్లాంకెట్ డొనేషన్ డ్రైవ్ చేస్తున్న హెచ్ బి ఎల్ ఉద్యోగులు.





**మేడ్చల్ మల్కాజ్గిరి /డిసెంబర్ 28/ అక్షరం న్యూస్ :**

వారంతా ఒక కార్పోరేట్ సంస్థలో ఉన్నత స్థాయి ఉద్యోగులు వారంలో ఆరు రోజులు రోజు వారీ కార్యక్రమాలతో బిజీగా గడుపుతారు, కానీ వారంలో ఒకరోజు మాత్రం సమాజానికి ఏదో చేయాలని సంకల్పంతో వినూత్నంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఆ సంస్థే ప్రముఖ బ్యాటరీ తయారీ సంస్థ "హెచ్ బి ఎల్ ఇంజనీరింగ్ లిమిటెడ్" అందులో ఉన్నత స్థాయిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న పలువురు ఉద్యోగులు "జాయ్ ఆఫ్ గివింగ్" (దినోత్సవం) పేరుతో ప్రతి ఏటానవంబర్, డిసెంబర్ నెలల్లో అనేక రకాల వినూత్న సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండటం గమ్యానార్హం. హెచ్ బి ఎల్ షామీర్పేట యూనిట్లో పలువురు ఉద్యోగులు ప్రతి సంవత్సరము నిరుపేద మహిళలకు ఉపాధి పేరుతో చిన్న చిన్న వ్యాపారాలు, కుట్టుమిషన్లు అందజేయడం మరియు వృద్ధాశ్రమాలు, అనాధ శరణాలయాలకు నిత్యావసర సరుకుల లు,అన్నదానం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు, గత సంవత్సరం నుంచి చలికాలంలో ఫుట్ పాత్ లపై నిద్రించే అభాగ్యులకు వింటర్ బ్లాంకెట్ డొనేషన్ డ్రైవ్ పేరుతో షామీర్పేట్ నుండి 50 కిలోమీటర్లు పరిధిలో ఉన్న వివిధ ప్రాంతాల్లో ఫుట్ పాత్ లు, బస్ షెల్టర్లు షాపుల షట్టర్ ల ముందు నిద్రిస్తున్న నిరుపేదలకు హెచ్ బి ఎల్ ఉద్యోగులు అర్ధరాత్రి వారి యొక్క వాహనాల్లో తిరుగుతూ దుప్పట్లు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా న్యూస్ టుడే వారు షామీర్పేట యూనిట్ హెడ్ శ్రీ రాఘవేంద్ర రెడ్డి ని పలకరించగా తమ సంస్థ ,ఇప్పటికే సి ఎస్ ఆర్ ద్వారా 108 అంగన్వాడీ సెంటర్ల లోని చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తుందని, అలాగే పలు స్కూల్స్ లలో మౌలిక సదుపాయాలు,పేద పిల్లలు కు స్కాలర్షిప్ లు కల్పిస్తుందని, వాటితో పాటు తమ యూనిట్ లో వివిధ హోదాలలో ఉన్న ఉద్యోగులు ప్రతి ఏటా జాయ్ ఆఫ్ గివింగ్ పేరుతో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. ఇలా చేయడం ద్వారా సమాజానికి ఎంతో కొంత తిరిగి ఇస్తున్నామని సంతృప్తి ఉంది అని తెలిపారు . ఈ కార్యక్రమంలో కంపెనీ ఉన్నత ఉద్యోగులు, విజయలక్ష్మి,హనూష్, రమణారెడ్డి, అనిల్ కుమార్, నారపరెడ్డి,మురళీమోహన్ కుమార్,కామేశ్వర రావు, ఫిరోజ్, భానుప్రకాష్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరివర్తన యశోద ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ సందర్భంగా దుప్పట్ల పంపిణీ...




**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 28/ అక్షరం న్యూస్ :**

స్థానిక పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి భద్రాచలం కార్యాలయం నందు క్రిస్మస్ సందర్భంగా వికలాంగులకు వృద్ధులకు అనాధలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి అధ్యక్షులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భద్రాచల పట్టణంలో అనేక మంది వికలాంగులు వృద్ధులు అనాధలు ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ సరిపోక చాలా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అటువంటి వారికి మా పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి తోడుగా నిలుస్తుందని, నాకున్న దాంట్లోనే మేము సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. శనివారం దుప్పట్ల పంపిణీ కార్యక్రమాని కి సహకరించడం మనసున్న మానవతావాది శివకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శివ మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు మా సంస్థకు సహకరించి వికలాంగులకు వృద్ధులకు అనాధలకు అండగా నిలుస్తారని ఆశిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో పరివర్తన యశోద ఫౌండేషన్ కమిటీ సభ్యులు కోట ప్రభాకర్, మారెం ఈశ్వర్ రెడ్డి, బర్ల జాన్ కుమార్, కొమ్మ గిరి నిహాల్, పాస్టర్ యేసురత్నం తదితరులు పాల్గొన్నారు.



# గాయత్రి విద్యానికేతన్‌లో అలరించిన రైమ్స్ ఫెస్ట్



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 28 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో శనివారం రోజున రైమ్స్ ఫెస్ట్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో ప్రీ ప్రైమరీ విద్య అనేది అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు ముఖ్యంగా నర్సరీ ఎల్ కె జి మరియు యుకెజి తరగతుల్లో టీచర్లు బోధించిన అంశాలు సరిగ్గా నేర్చుకుంటే వారు ముందు తరగతుల్లో ఇంకా బాగా రాణించే అవకాశం ఉందన్నారు రోజూ పుస్తకాలతో కుస్తీ పట్టి చదివి చదివి అలిసిపోయిన మీ మా చిన్నారుల మానసిక ఆనందం కోసం నేడు మా పాఠశాల ఆవరణలో రైమ్స్ ఫెస్ట్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు అనంతరం గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ స్థాయిలో రైమ్స్ నేర్పడం వలన పిల్లలలో జ్ఞాపక శక్తి విషయ గ్రహణ శక్తి హావభావాలు వివిధ పదాలు, వాటిని పలికే విధానం సభ్యత సంస్కారం పెద్దలతో ప్రవర్తించే విధానం తదితర అంశాలు సులభంగా నేర్చుకునే అవకాశం ఉంది కాబట్టి మనం రైమ్స్ ని నేర్పించడం ద్వారా పిల్లలకు సరదాతో పాటు వారికి తెలియకుండానే భాషాపరమైన అంశాల్లో పట్టు సాధించి వారిలోని భయం తొలగి వారు తమ భవిష్యత్ లో మరింతగా రాణించే అవకాశం ఉందన్నారు రైమ్స్ ఫెస్ట్ ని విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన ప్రీ ప్రైమరీ టీచర్లను ఈ సందర్భంగా అభినందించారు ఈ కార్యక్రమంలో చిన్నారులు చిన్న చిన్న పదాలతో ముద్దు ముద్దు మాటలతో చేసిన ఉపన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి అనంతరం విద్యార్థినీ విద్యార్థులు పఠించిన భగవద్గీత శ్లోకాలు అందరినీ మంత్రముగ్దులను చేశాయి రంగురంగుల వేషధారణలో వచ్చిన విద్యార్థినీ విద్యార్థులు తమ బుడి బుడి అడుగులతో ఇంగ్లీష్ హిందీ మరియు తెలుగు రైమ్స్ కి అనుగుణంగా చక్కని హావభావాలతో నృత్యం చేయడం చూసి ఆహుతులు సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్ ఉపాధ్యాయ బృందం పోషకులు పాల్గొన్నారు.

### మన్మోహన్ సింగ్ గారి మరణం పట్ల సంతాపం తెలిపి

# ఘన నివాళులు అర్పించిన గంగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు...

**చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు -మన్మోహన్ సింగ్ గారి మరణం దేశానికి తీరని లోటు...**
**దేశం దూరదృష్టి కలిగిన రాజనీతిజ్ఞుడునీ కోల్పోయింది...ఆయన ఆర్థిక విధానాలు దేశంలో పేదరికాన్ని తగ్గించాయి...**
**దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మన్మోహన్ సింగ్ చిరాస్మరణీయులు...**





**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ డిసెంబర్ 28(అక్షరం న్యూస్)**

గంగారం మండలం లోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాడీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గంగారం మండల కేంద్రంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారికి ఘనంగా నివాళులర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థించి కొన్ని నిముషాలు మౌనం పాటించిన గంగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారి మరణం భారతదేశంలో భారత ఆర్థిక వ్యవస్థకు తీరని లోటు, మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు దేశ ఆర్థిక వ్యవస్థను సంస్కరించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు దేశానికి ఆయన చేసిన సేవా రాజకీయ జీవితం వినయంతో కూడిన నడవడిక ఎప్పటికీ గుర్తుండిపోతాయి. 1991 నుంచి 2014 వరకు మన్మోహన్ సింగ్ చేసిన సేవలు దేశ చరిత్రలో స్వర్ణ యుగమే ఆయన వినయ విధేయత గల వ్యక్తి. ఆయన మాటలు గట్టిగా మాట్లాడకపోయినా మౌనమే ఘనంగా పనిచేస్తుంది ఆయన ఆలోచన లోతు దేశ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టిందన్నారు పాఠాలు చెప్పే అధ్యాపకుడి నుంచి దేశాన్ని పాలించిన ప్రధానమంత్రి దాకా ప్రతి దశలో ప్రతి పనిలో ఆయన పేరు చెరగని ముద్రల నిలిచిపోయింది నేటితరం రాజకీయాల్లో రేపటి తరానికి ఆదర్శంగా విద్యావేత్త ఆర్థిక వేత్త సంస్కరణల రూపశిల్పి మన్మోహన్ సింగ్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందంటూ ఆయన సేవలను కొనియాడారుమన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఓ గొప్ప నాయకున్ని కోల్పోయింది.సాధారణ కుటుంబంలో జన్మించిన ఆయనకు ఆర్థికవేత్తగా దిగారు దేశ ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు విశేషంగా కృషి చేశారు.దూర దిష్టి కలిగిన రాజనీతిజ్ఞుడినీ దేశం కోల్పోయింది ఆర్థిక విధానాలు దేశంలో పేదరికం తగ్గించాయి అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు మాజీ జెడ్పిటిసి ఈసం రమ సురేష్ మాజీ వైస్ ఎంపీపీ ముడిగ వీరభద్ర పోతయ్య కోఆప్షన్ ఎస్కే సయ్యద్ మండల ప్రధాన కార్యదర్శి రాదారపు కొమురయ్య మాజీ సర్పంచులు చుంచ వెంకటలక్ష్మి,చింత సారక్క వర్కింగ్ ప్రెసిడెంట్ పెనుక పురుషోత్తం మండల యూత్ అధ్యక్షుడు ముడిగా విజయ్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుండగాని శ్రీధర్ సీనియర్ నాయకులు సాంబయ్య సమ్మయ్య బక్కయ్య రవి యాదగిరిఈసం సురేష్ గోగు సునీల్ గోగు సురేష్ బీరబోయిన రామస్వామి రఘు, సుంచ వెంకటేష్, శ్రీను పాపయ్య నరేష్ కృష్ణారావు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంకు ఏర్పాట్లు

**-నేడు 250 మందితో సమావేశం -సింగరేణి లో ఇదే మొట్టమొదటి సారి...**

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 28 అక్షరం న్యూస్:**



సింగరేణి సంస్థ లో ప్రకృతి కి విరుద్ధంగా 30 నుంచి 40 సంవత్సరాలు ఉద్యోగాలు నిర్వహించి పదవి విరమణ(రిటైర్డ్) పొందిన ఉద్యోగులందరు ఒకే తాటిపైకి రావాలనే ఉద్దేశ్యం తో కొందరు రిటైర్డ్ ఉద్యోగుల నుండి ఈ ఆలోచన ఉద్భవించింది. దీనితో ఆర్జీ-3, ఏపిఎ డివిజన్ లకు చెందిన కొందరు రిటైర్డ్ ఉద్యోగులు ఒక వాట్స్ అప్ గ్రూప్ ను క్రియేట్ చేశారు. దీనికి భారీ స్పందన లభించింది. విశ్రాంతి ఉద్యోగులు అందరు ఆదివారం జరిగే ఆత్మీయ సమ్మేళనానికి హాజరు కావాలని గ్రూప్ లో మెసెజ్ పెట్టారు. దీనికి అనుకున్న దానికన్నా భారీ స్పందన లభించింది. సుమారు 250 మంది రిటైర్డ్ ఉద్యోగులు వివిధ ప్రాంతాల నుండి ఈ ఆత్మీయ సమ్మేళనానికి వస్తున్నారు. ఒక్కొక్కరు తమ వంతుగా రూ.1000/- చెల్లించారు. సెంటినరీ కాలనీ లోని జేఎన్టీయూ కళాశాల ప్రాంతం లో ఉన్న సాయిరాం గార్డెన్ లో ఈ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేస్తున్నారు. దీనికి ముఖ్య అతిథులుగా ఇద్దరు జీఎంలు నరేంద్ర సుధాకర రావు, కొప్పుల వెంకటేశ్వర్లు హాజరు అవుతున్నారు. హాజరైన ప్రతి ఒక రిటైర్డ్ ఉద్యోగికి ఆయన, సతీమణి తో కూడిన ఫోటో అంటించిన ఒక మెమొంటో ను అందచేయనున్నారు. వివిధ ప్రాంతాలు, పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విశ్రాంతి ఉద్యోగులు అందరు ఒకే చోట కలిసి తమ గత స్మృతులను నెమరువేసుకోవడం తో పాటు ప్రస్తుత సాధకబాధలు పాలు పంచుకోవడానికి ఇది ఒక వేదికగా మారుతుందని చెప్పవచ్చు.

# ట్రెంచ్ కటింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలి

**... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష -కన్నాల, పందులపెల్లి గ్రామాలలో ట్రెంచ్ కటింగ్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**
**జాతీయ రహదారి కింద సేకరించిన భూములలో ఎసంగి పంటలు సాగు చేయరాదు**



**పెద్దపల్లి , ప్రతినిధి డిసెంబర్-28 అక్షరం న్యూస్**

వరంగల్ -మంచిర్యాల జాతీయ రహదారి ఎన్.హెచ్ 163 జీ నిర్మాణానికి సేకరించిన భూములలో ట్రెంచ్ కటింగ్ పనులు పూర్తి చేసి జాతీయ రహదారి ఆథారిటి అప్పగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలంలోని కన్నాల, పందులపెల్లి గ్రామాలలో ట్రెంచ్ కటింగ్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మంచిర్యాల-వరంగల్ -ఖమ్మం జిల్లాలను కలిపే 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే సేకరించిన భూమిని జాతీయ రహదారుల అథారిటీ అప్పగించామని, మంథని మండలం కన్నాల, పందులపెల్లి గ్రామాలలో ట్రెంచ్ కటింగ్ పనులను ప్రారంభించిందని, భూములలో ట్రెంచ్ పనులను సకాలంలో పూర్తి చేసి, జాతీయ రహదారి నిర్మాణ పనులు సజావుగా జరిగేందుకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.జాతీయ రహదారి కింద సేకరించిన భూములలో ఎసంగి పంటలు సాగు చేయరాదని రైతులకు సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని తహసిల్దార్ రాజయ్య, సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సిబ్బంది ని ఉద్యోగులుగా గుర్తించాలి





**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ డిసెంబర్ 28(అక్షరం న్యూస్)**

గంగారం మండలం లోని తెలంగాణ గ్రామ పంచాయతీ సిబ్బందికి పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల జేఏసీ అధ్యక్షులు యండి హైమద్ పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శనివారం మహబూబాబాద్ జిల్లా గంగారం మండల కేంద్రము లోని ఎంపిడివో మోమోర ఇచ్చిన్నారు కార్యాలయం ఆవరణంలో రెండు రోజుల సమ్మెను ప్రారంభించారు ముందుగా బారత ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి సంతాపకంగా రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ నివాళులు అర్పించారు ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి యం శ్రీ కళ జేఏసీ సభ్యులు బి నాగేశ్వరరావు బి నర్సయ్య జె వెంకన్న డి అనిల్ కుమార్ డి రవితేజ యం నరేష్ సిహెచ్ వెంకటేష్ బి రవి కె రఘ ఇ శ్రీ నివాస్ కె విజయ్ జె కాంతారావు వి రాఘవులు సిహెచ్ రఘ వి ప్రకాష్ యం శ్రీ రాములు ఇ కాంతారావు బి కాంతమ్మ డి సమ్మయ్య యం ఈశ్వర్ ఇ రవి డి రాములు యస్ రామస్వామి బి నగేష్ పి సమ్మయ్య పి లక్ష్మీ నర్సు వి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## డబల్ బెడ్ రూమ్ ఇళ్ళను పరిశీలించిన ఎమ్మెల్యే

### .... సత్వరం పూర్తి చేయాలని ఆదేశం



**పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 28 అక్షరం న్యూస్‌బీ**

పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని చందపల్లి హనుమంతుని పేట్ శివారులో గల డబుల్ బెడ్ రూమ్ ల వద్ద పెండింగ్ పనులను పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చందపల్లి మరియు హన్మంతునిపెట్ శివార్లలో గల డబల్ బెడ్ రూంల వద్ద దాదాపు అన్ని పనులు పూర్తి చేసుకోవడం జరిగింది అని ప్రధాన సమస్యలు అయినటువంటి వాటర్ ట్యాంక్,మురికికాలువలు,సేఫ్టీక్ ట్యాంక్ ఇతరత్రా పనులు పూర్తి కావస్తున్నాయని గతంలో పనులు పూర్తి కానందున ఇప్పటి ఇంక 4కోట్ల పైచిలుకు డబ్బులు ఖర్చు పెట్టడం జరుగుతుంది అని కరెంట్ లైన్ పూర్తిచేసుకొని సంక్రాంతి పండుగ వరకు అయిన వీలైనంత త్వరలో లబ్దిదారులకు పంపిణీ చెయ్యడం జరుగుతుంది అని అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల సర్వే చాల పకడ్బందీగా చేయడం జరుగుతుందని అర్హులైన నిరుపేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సిలర్లు నేతేట్ల స్వరూప కుమారస్వామి,ఉప్పు స్వరూప రాజు, భూతగడ్డ సంపత్,తూముల శుభాష్,వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప,మున్సిపల్ ఏఈ సతీష్ మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 10 లోపు ఎంపిడీఓ ప్రాంగణంలోని కార్యాలయాల తరలింపు పూర్తి కావాలి

**... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**లిలిబస్సు డిపో ఏర్పాటుకు భూమి అప్పగింతపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**




**పెద్దపల్లి ప్రతినిధి , డిసెంబర్-28 అక్షరం న్యూస్**

జనవరి 10 లోపు పెద్దపల్లి ఎంపిడీఓ ప్రాంగణంలోని కార్యాలయాల తరలింపు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బస్సు డిపో ఏర్పాటుకు భూమి అప్పగింతపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లిలో బస్సు డిపో మంజూరైన నేపథ్యంలో స్థలం అప్పగించేందుకు వీలుగా పెద్దపల్లి ఎంపీడీవో ప్రాంగణంలో ఉన్న కార్యాలయాల తరలింపు వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ కార్యాలయాలు, అబ్కారీ శాఖ కార్యాలయం తరలింపుకు ప్రభుత్వ భవనాలలో అనువైన చోటున ఎంపిక చేసుకోవాలని, అవసరమైతే ప్రైవేటు భవనాలను సైతం ఎంచుకోవాలని, జనవరి 10 లోపు కార్యాలయాల తరలింపు ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఈ.ఈ. పి. ఆర్ .గిరీష్ బాబు, డిఇఓ మాధవి సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాంనగర్ ను నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ కి వినతిపత్రం అందజేత



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 28 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం రత్నాపూర్ పంచాయతీ పరిధిలోని రాంనగర్ ను నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కి వినతి పత్రం అందజేసిన తాజా మాజీ 9వ వార్డు సభ్యురాలు కుంటా సదాలక్ష్మి రాజయ్య. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న నూతన గ్రామపంచాయతీలకు సంబంధించిన అన్ని అర్హతలు కలిగిన రాంనగర్ ను ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో కుంట చక్రవర్తి రామగిరి యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎం డి యాసిన్ కాంగ్రెస్, పార్టీ సీనియర్ నాయకులు, మామిడి మోహన్, సమ్మెట శ్రీకాంత్, గుడేపు ఓదెలు తదితరులు పాల్గొన్నారు.



# పభుత్వ అధికారులు ఏజెన్సీ చట్టలను గౌరవించాలి

**ప్రభుత్వ అధికారులు ఏజెన్సీ చట్టలకు లోబడి పని చేయాలి -"తుడుం దెబ్బ"**

**ఉమ్మడి కొత్తగూడ ఏజెన్సీ మండలం లో అనుమతులు లేకుండ బోర్లు, బావులు, విద్యుత్ కనెక్షన్, వేయిస్తున్న ఏజెంట్లు - బండి ఓనర్లపై అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి-"తుడుం దెబ్బ"**

**ఏజెన్సీ లో గిరిజనేతరుల వసూళ్ల దందా-తుడుం దెబ్బ -ఆదివాసీ హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ**

**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ డిసెంబర్ 28(అక్షరం న్యూస్)**
ఉమ్మడి కొత్తగూడ మండలంలోని రెవెన్యూ, భూములలో ఎటువంటి అనుమతులు లేకుండ బోర్లు, బావులు, విద్యుత్ కనెక్షన్ వేస్తున్న వారిపై అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి. ఏజెన్సీ చట్టాలను ఎరచూపి అక్రమలకు పాటుపడుతున్న ఇతర వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ "డిమాండ్ చేస్తుంది. ఉమ్మడి కొత్తగూడెం మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం అధికంగా ఆదివాసులు నివసిస్తున్నారు. వారికి ప్రత్యేకమైన సంస్కృతి సాంప్రదాయాలు హక్కులు చట్టాలు కలిగి ఉన్నారు. పూర్వం ఈ దేశం కోసం ఎందరో ఆదివాసులు స్వేచ్ఛ స్వతంత్రం కోసం పోరాటం చేసి అమరులయ్యారు. ఈ దేశానికి స్వతంత్రం అనంతరం భారత రాజ్యాంగం ప్రత్యేకమైన భూభాగాన్ని హక్కులను చట్టాలను పొందుపరుస్తూ 5వ షెడ్యూల్ ప్రాంతాన్ని రాజ్యాంగంలో పొందుపరుచుతూ 5 వ షెడ్యూల్ ని మినీ రాజ్యాంగం అని తెలపడం జరిగింది. జల్ ! జంగిల్ !! జమిన్!!! మా గూడెం లో మా రాజ్యం నినాదంతో బ్రిటిష్ వారిపై ఆదివాసులు చేసిన పోరాటాల ఫలితంగా వారికి ప్రత్యే కమైన హక్కులు చట్టాలు చేయడం జరిగింది అందులో భాగంగానే పార్లమెంటు "అటవీ హక్కుల గుర్తింపు చట్టం-2006" ని తీసుకురావడం జరిగింది ఈ చట్టం వారు సాగు చేసుకుంటున్న అటవీ భూమిని గుర్తించి ప్రభుత్వం సర్వే నిర్వహించి హక్కు పత్రం జారీ చేసి ఆదివాసీ రైతులు ఆ భూములలో వ్యవసాయం చేసుకోవడానికి అవకాశం కల్పించింది. గిరి వికాసం పథకం ద్వారా బోర్లు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేసుకోవచ్చని చెబుతున్న కొందరు తమ స్వార్థం కోసం అమాయకులైన ఆదివాసులను ఆసరాగ చేసుకొని బోర్లు బావులు విద్యుత్ కనెక్షన్ల ల కొరకు వారి వద్ద వేల కొద్ది రూపాయలు దండుకుం టున్నారు. ఉమ్మడి మండలంలో ఎక్కువ శాతం వర్షాధార పం టలు పండుతాయి అటవిశాఖ అధికారులు వారి భూమికి పట్ట ఉన్నా కూడా అనుమతులు ఇవ్వకపోవడం వలన ఏజెన్సీలో ఉన్న ప్రజలు ఏజెంట్ల చేతిలో మోసపోతున్నారు ఆదివాసి రైతులు సాగు చేసుకుం టున్న భూమికి అన్ని అర్హతలు ఉన్న వారికి అనుమతి ఇవ్వడం లేదు. గిరిజనేతరుల భూమికి ఎటువంటి పత్రాలు లేకుండా అధికా రులు వారి వ్యవసాయ భూములకు బోర్లు బావులు విద్యుత్ కలెక్షన్లకు అనుమతులు ఇస్తున్నందున చట్టాన్ని అధికా రులు కూని చేస్తున్నారు. "అటవీ హక్కుల గుర్తింపు చట్టం-2006 " లో ఉన్న నియ మ నిబంధనలు పాటించకుండా అధికారులు చట్టాన్ని నిరుగరిస్తున్నా రు. ఉమ్మడి కొత్తగూడ ఏజెన్సీ మండలంలో విధులు నిర్వహిస్తున్న వివి ధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు ఏజెన్సీ చట్టలని గౌరవించాలని చట్టా లుకు హాని కలిగించే విధంగా వ్యవహరిస్తే "ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం-దెబ్బ" చూస్తూ ఊరుకోదని భారత రాజ్యాంగం ఆదివాసులు కల్పించిన హక్కులు చట్టాలు అమలు కొరకు "తుడుం దెబ్బ "పోరాడుతూ ఉంటుంది. ఉమ్మడి మండలంలో అనుమతులు లేకుండా ఉన్న బోర్ వెల్స్ బండ్లను సిజ్ చేసి బండి యజమాని మరియు ఏజెంట్లపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఏజెన్సీ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న వివిధ శాఖల ఉద్యోగులు చట్టాలకు హాని కలిగించవద్దని ఏజెన్సీలో ఆదివాసులకు ఉన్న హక్కులు చట్టాలు గౌరవించాలని ఏజెన్సీ ప్రాంతంలో చట్టాలను అడ్డుపెట్టుకొని ఇతర వ్యక్తులు అక్రమ వసూళ్లకు పాటుపడుతున్నారని అలాంటి వారిని గుర్తించి కఠినమైనా చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. ఉమ్మడి మండలం లో ఉన్న ఆదివాసీ ప్రజలు, యువత, పేసా గ్రామ కమిటీ సభ్యులు ఆదివాసి హక్కులు చట్టాలు సంస్కృతి సంప్రదాయాలను కాపాడు కోవాలని ,ఆదివాసీలు ప్రశ్నించడం నేర్చుకోవలి అని అన్నారు. నాయకులు యువకులు

## రాజకీయాలకు అతీతంగా అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి...

**సిపిఐ(ఎం)పార్టీ ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై.విక్రమ్**



**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 28 (అక్షరంన్యూస్)**
ఖమ్మం: ఖమ్మం అసెంబ్లీ పరిధిలో రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ పథకం ద్వారా అర్హుల అందరికీ ఇంటి స్థలాలు మరియు ఇల్లు కట్టుకోవడానికి ఒకసారి ఐదు లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ కు సిపిఐ (ఎం) పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మెమొరాండం అందించారు. ఈ సందర్భంగా డివిజన్ సెక్రటరీ వై విక్రమ్ మాట్లాడుతూ ప్రజాపాలనలో దరఖాస్తులు చేసిన వారిలో కొద్దిమందికి ఆన్ లైన్ చేయకపోవడంతో వారిని సర్వేను మినహాయింపు ఇవ్వడం సరికాదని తెలిపారు. వెంటనే కార్పొరేషన్ కార్యాలయంలో ప్రత్యేకంగా మరోసారి అర్హులైన వారికి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఇచ్చి వాటిని కూడా ఇందిరమ్మ పథకం కింద సర్వే నిర్వహించాలి అని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేకపోవడంతో నిజమైన అర్హులకు ఈ పథకం వర్తింపు లేకపోవడం శోచనీయమని వెంటనే రేషన్ కార్డులు ఇచ్చి సర్వే నిర్వహించాలి అని డిమాండ్ చేశారు. ఇల్లు కట్టుకోవడానికి ఇచ్చే ఐదు లక్షలు కూడా విడతల వారిగా కాకుండా ఒకేసారి ఐదు లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నగరంలో పలుచోట్ల ఇందిరమ్మ కమిటీ సభ్యుల పేరుతో రాజకీయ అవకాశవాదం కొద్దిమంది చోటా నాయకులు హడావుడి చేస్తున్నారు అని, ఈ పథకం రాజకీయాలకు అతీతంగా అర్హులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు శుక్రవారం. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎం.ఏ.జబ్బార్ , ఎస్.నవీన్ రెడ్డి, దొంగల తిరుపతిరావు, షేక్.మీరా సాహెబ్, కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, నగర నాయకులు భుక్యా శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్, షేక్.నాగులు మీరా, బత్తిని ఉపేందర్ ,వజినేపల్లి శ్రీనువాసురావు, నర్రా రమేష్, బేగం , అమరావతీ, జీడిగుండ్ల వెంకన్న బాబు, గాలి వెంకటాద్రి, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పించిన.. మాజీ ఎంపీపీ



**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా,డిసెంబర్ 28 అక్షరం న్యూస్:**
భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ కి కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ నివాళులర్పించారు. మండల కేంద్రంలో శనివారం అంబేద్కర్ విగ్రహ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ చదువుకున్నటువంటి సందర్భంలో ఆర్థిక శాస్త్రం నైపుణ్యత పొంది విదేశాలలో కూడా చదువుకొని భారత దేశానికి వచ్చిన పరిస్థితులలో ఆనాడు ఆర్థిక శాస్త్రం చదివి ఆ తర్వాత ఉన్నటువంటి పరిస్థితుల్లో 82 నుంచి 85 వరకు రిజర్వ్ బ్యాంకు గవర్నర్గా ఆ తర్వాత రాజ్యసభ సభ్యునిగా తర్వాత పివి నర్సింహారావు కాలంలో ఆర్థిక మంత్రిగా చాలావరకు పని చేసినటువంటి వ్యక్తి ప్రపంచవ్యాప్తంగా కూడా అన్ని రంగాలలో దేశం విధాలైనటువంటి పరిస్థితుల్లో ప్రపంచ దేశాలలో కూడా ఆర్థిక పరమైనటువంటి వ్యవస్థ నాశనం అయినటువంటి కాలంలో కూడా మన భారతదేశంలో ఉన్నటువంటి వ్యవస్థగా దాడిలో పెట్టి ఆర్థికపరమైన వృద్ధిరేటు అభివృద్ధి దశలో తీసుకువచ్చినటువంటి మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ మన్మోహన్ సింగ్ అని అన్నారు ఎవరితో భేదాభిప్రాయాలు లేనటువంటి వ్యక్తి అన్ని పార్టీలను సమన్వయంతో చేసినటువంటి వ్యక్తి మన్మోహన్ సింగ్ అని 2014 లో ప్రధానమంత్రిగా పది సంవత్సరాలు చేసినటువంటి కాలంలో ఎన్నో రకాలైనటువంటి సంస్కరణలు పేదవాడికి కూడు కావాలని ఉద్దేశంతోటి అనేక రకమైన సంస్కరణను ప్రవేశపెట్టి ఈనాడు మనకు వంద రోజుల పని చేస్తా ఉన్నమంటే ఆనాడు మన్మోహన్ సింగ్ ప్రవేశపెట్టినటువంటి ఎన్ ఆర్ ఈ జె ఎస్ అంతేకాకుండా బ్యాంకుల విషయాలలో కూడా రకరకాల అయినటువంటి సంస్కరణలు తీసుకొచ్చి ప్రతి ఒక్కరికి కూడా పేదవారికి అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో భారతదేశవ్యాప్తంగా కూడా 70 వేల కోట్లను రుణమాఫీ చేసినటువంటి రైతన్నలకు ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మన్మోహన్ సింగ్ సారత్వంలో నడిచినటువంటి కార్యక్రమాలు అన్నారు ప్రతి ఒక్కరికి కూడా యువతలకు మహిళలకు కూడా ఈ యొక్క కార్యక్రమాలు రూపకల్పన చేసినటువంటి మన్మోహన్ సింగ్ ఈరోజు లేకపోవడం చాలా దురదృష్టకరమని వారు లేని లోటు కాంగ్రెస్ పార్టీకి తీరని లోతుగా భావిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజనవేన సదయ్య, జిల్లా ఉపాధ్యక్షులు యండి మునీర్, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, యువజన సంఘం మండల అధ్యక్షులు సొన్నాయి టెంకం శివరామకృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సబ్బని రాయమల్లు,డైరెక్టర్లు ఎనగంటి రవి, దాగేటి రామచంద్రం, మాజీ మార్కెట్ చైర్మన్ జిన్న రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీలు బంగారు రమేష్,పోట్యాల మొండయ్య, ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షులు ఎండి రహీం ఖాన్, రానవేన క్రాంతి కుమార్,గోలి సుధాకర్,తాండ్ర సురేష్,తాండ్ర కిష్టయ్య, బందెల శ్రీనివాస్,,మోటం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించిన.. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అడపా అనిల్ చౌదరి



**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 28 (అక్షరంన్యూస్)**
నూతనకల్ గ్రామంలో సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ చొరవతో నూతనకల్ గ్రామంలో శాంక్షన్ అయినటువంటి ఎస్సీ కాలనీలో సిసి రోడ్ పనులను పరివేక్షించిన ఖమ్మం జిల్లా యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి పర్యవేక్షించారు. నాణ్యతతో రోడ్లు వేయాలని అక్కడ పనిచేస్తున్న కాంట్రాక్టర్లను ఆయన కోరారు. ఆయన వెంట నూతనకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్యాణ్ వెంకటయ్య, కిన్నెర శీను, వంగూరి భూషణం, తోట శ్రీకాంత్, వారాల అజయ్, బుజ్జి బాబు తదితరులు ఉన్నారు.

## సుందరయ్య పార్థివ దేహాన్ని సందర్శించి, శ్రద్దాంజలి, ఘటించిన.. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్



**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 28 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి సీకే న్యూస్ రిపోర్టర్ కొత్తపల్లి విజయ్ తండ్రి పంచాయతీ కార్మికుడు కొత్తపల్లి సుందరయ్య గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాపా సుధాకర్, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతికి గల కారణాలను వారి కుమారుడు విజయ్ ను అడిగి తెలుసుకున్నారు. విజయ్ పరామర్శించి ధైర్యంగా ఉండాలని ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కటికి కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు వారాల అజయ్, సెక్రెటరీ దుగ్గిదేవర రవీంద్ర, భూక్యా అంజయ్య, బుచ్చిబాబు, జమల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కాపాడండి



**౧-ఓసి క్లబ్ కాదు, ప్రభుత్వ క్లబే.**

**-ప్రజా ప్రతినిధలు, అధికారులు చొరవ చూపాలి... పురపాలక సంఘ సిపిఐ పార్టీ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి.**

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 28.**
పురపాలక సంఘ పరిధిలోని పట్టణ నడిబొడ్డున గల ఓసి క్లబ్ భూమి, ప్రభుత్వ క్లబ్దేనని పురపాలక సంఘ సిపిఐ పార్టీ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి అన్నారు. శనివారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రెండు ఎకరాలు 50 కోట్ల విలువ చేసే భూమి అది ఓసి క్లబ్ కాదని, ముమ్మాటికీ ప్రభుత్వ క్లబ్బాదేనని సాక్షాదారులతో సిపిఐ మున్సిపల్ ఫోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి నాయకత్వంలో మహబూబాద్ ప్రభుత్వ క్లబ్ సాధన ఉద్యమం. మున్సిపాలిటీ/ జిల్లా యంత్రాంగం /రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, స్థానిక ఎమ్మెల్యే - ఎంపీలు చొరవ చూపాలని సిపిఐ ఫ్లోర్ లీడర్ విజ్ఞప్తి చేశారు.


6-4-1/1 ప్రభుత్వ క్లబ్ ఆధారంతో రూపొందించిన కరపత్రాల కు, నేటి సిపిఐ ఉద్యమానికి ప్రజల నుండి విశేష స్పందన ఆందోళన వెన్ను తట్టి అభినందిస్తున్న ప్రజలు... ఈ ఆందోళన ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ క్లబ్ పేరుతో నాటి కలెక్టర్ మౌల్వి అబ్దుల్ బాసిత్ ఖాన్ సాహెబ్ %శీఅ ꠸ష్ట్ర చాదీూచీ 1340 ఖీూూూ×% (పాసి భాషలో సంవత్సర తేదీ) ఇంగ్లీష్ క్యాలెండర్ ప్రకారం అక్టోబర్ 27, 1930 సంవత్సరంన శంకుస్థాపన ఫౌండేషన్ చేసినారని తెలిపారు. మేజర్ గ్రామపంచాయతీగా మానుకోట తాలూకా కేంద్రంగా ఉన్న సమయంలో అప్పుడున్న రాజకీయ పరిస్థితులు పూర్వ రంగంలో నాటి రాజకీయ ఆర్థిక పలుకుబడి కలిగిన కొందరు మహబూబాబాద్ క్లబ్ ను ఆఫీసర్ ఓసి క్లబ్ గా చలామానంలోకి తెచ్చి ఆర్థిక అట్టి ప్రభావిత శక్తులను వ్యక్తులకు అడ్డాగా ఉండేటివి అని అన్నారు. 6-4-1/1 నెంబర్ తో నాడు ఉండేదన్నారు, అది ఓసి క్లబ్ కాదు ముమ్మాటికి అది మహబూబాబాద్ ప్రభుత్వ క్లబ్ అని ఆనాడు. 2017 సంవత్సరంలోనే తాను గ్రామపంచాయతీ మున్సిపాలిటీ రికార్డులతో ఉన్న వివరాలను ఆధారాలతో బహిర్గతం చేసి ధర్నాలు ఆందోళనలు చేపట్టడం జరిగింది అన్నారు. 2018 సంవత్సరంలో సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించిన సమగ్ర సమాచారం సాక్ష్యాలు కల్లేదులుగా ఉన్న నాటి బాధ్యులు ఎవరు కూడా చర్యలు తీసుకోలేదు అన్నారు. సుమారు 2011- 2012 సంవత్సర కాలంలో ఈ క్లబ్ ప్రజా అవసరాలకు వినియోగించాలని నాటి వరంగల్ ఉమ్మడి జాయింట్ కలెక్టర్ వాకాటి కరుణ పోలీస్ రెవిన్యూ ఉన్నతాధికారులకు దృష్టికి తెచ్చిన సందర్భంలో వారు స్వయంగా ఈ స్థలాలను కూడా పరిశీలించడం జరిగిందన్నారు, 2021 2022 సంవత్సరంలో రామ్ మందిరం నుండి క్లబ్ వరకు రోడ్డు విస్తరణ వెడల్పులో భాగంగా అనేక ఏళ్లుగా గుంశీలు, తోపుడుబండ్లు ఏర్పాటు చేసుకొని వారి జీవనోపాధి పోతున్నందున ఇట్టి చిరు వ్యాపారులు వీధి కార్మికులు గుంచి దారులకు ఇతరులకు ప్రత్యామ్నాయంగా ప్రధాన రోడ్డు వెంబడి వ్యాపార సముదాయ భవనాలను మున్సిపాలిటీ ఆధ్వర్యంలో రోడ్డు అన్నీ వైపులా నిర్మించి శాశ్వత పరిష్కారం చేయాలని మిగిలిన స్థలంలో కళాక్షేత్రం, మినీ ఇండోర్ స్టేడియం కు గాని ఇతర ప్రజా అవసరాలకు వినియోగించాలని అప్పటి గౌరవ కలెక్టర్ శ్రీ శివలింగయ్యకు కమిషనర్ స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రదర్శనగా వెళ్లి విన్నపించడం జరిగిందని గుర్తు చేశారు. గత పదిహేనులుగా టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు అధికారులు చేష్టలుడికి చూశారే తప్ప ఇట్టి ప్రభుత్వ క్లబ్ ను స్వాధీనం చేసుకోవడం శోచనీయం అన్నారు, 2011 సంవత్సరంలో మహబూబాబాద్ మున్సిపాలిటీ 2017 సంవత్సరం జిల్లా కేంద్రంలో మారిన విషయం మన అందరికీ విధితమే ఈ క్రమంలో జిల్లా నడిబొడ్డున ఉన్న సుమారు రెండు ఎకరాల విశాలమైన సుమారు రూ.. 50 కోట్ల రూపాయలు విలువచేసే ఈ స్థలాన్ని కొన్ని శక్తులు హస్తగతం చేసుకునే చర్యలు పూనుకున్నాయని, వీరికి అండగా నాటి ముగ్గురు కీలక టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు అయిన నియోజకవర్గ ముఖ్య ప్రజా ప్రతినిధులు ఒకరు మున్సిపాలిటీ బిఆర్ఎస్ పాలకపక్ష ప్రధాన ప్రతినిధులు ఇద్దరూ కను సన్నల్లో చాప క్రింద నీరులా లోపల యంత్రాంగం నడిపి భారీ స్కెచ్ వీసారన్నారని అన్నారు. ఓసి క్ల పేరుతో చలామణి అయ్యే పెద్దలకు ఆ ముగ్గురు డిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, పురపాలక సంఘ కీలక అధికారి వారితో లోపాయికరంగా ఒప్పందం చేసుకొని కంచే చేను మేసిన చందంగా క్లబ్ ఆధ్వర్యంలో సలహాలు ఇచ్చినారన్నారు. అంతే కాకుండా ఓసి క్లబ్ బాధ్యులం అంటూ చెలామని అయ్యే కొందరి ఓసి క్లబ్ అభివృద్ధి కమిటీ వేసి దానికి మహబూబాబాద్ టిఆర్ఎస్ మున్సిపల్ పాలకపక్ష ప్రధాన ప్రతినిధి ఇట్టి ఓసి క్లబ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ గా పత్రికాముఖంగా ప్రకటించినట్లు తెలిపారు. ఈ కమిటీపై సిపిఐ ప్రశ్నించడం ఆక్షేపించడంతోపాటు ప్రజాక్షేత్రం నుండి విమర్శలు రావడంతో అనివార్యంగా ప్రధాన ప్రజా ప్రతినిధి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు ఆ తర్వాతే మాజీ సీఎం కేసీఆర్ గారిడి జీవో నెంబర్ 34 ఇచ్చి ప్రకటించిన రూపాయలు 50 కోట్ల అభివృద్ధి పనిలో భాగంగా ఈ క్లబ్ స్థలాన్ని ఎంపిక చేయకుండా ప్రస్తుత మహబూబాద్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని కళాక్షేత్ర నిర్మాణానికి ఎంపిక చేసే టెండర్లు పిలిచినారు అన్నారు అంతేకాకుండా ఈ తహసీల్దార్ కార్యాలయాన్ని వేరే ప్రాంతానికి మార్చే నిర్ణయాలు కూడా చేసినారన్నారు అయితే విధులు మాత్రం రాలేదు అంతేకాకుండా బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఓడిపోవడం టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు గెలవక పోవడంతో పనులు ప్రారంభం కాలేదన్నారు 50 కోట్ల రూపాయలు విలువ చేసే సుమారు రెండు ఎకరాల్లో ఉన్నాయి విశాలమైన ప్రభుత్వ క్లబ్ స్థలంను మహబూబాబాద్ మున్సిపాలిటీ, జిల్లా ప్రభుత్వ యంత్రాంగం నూతన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి స్వాధీనం చేసుకోవాలన్నారు. అందుకు స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్ తగిన చొరవ చూపాలని కోరుతున్నామన్నారు. అందరి అభిప్రాయాలు అఖిలపక్ష సలహాలు తీసుకొని మహబూబాబాద్ మున్సిపాలిటీ జిల్లా కేంద్రానికి స్థలమునుకంగా ఉండే ఒక బృహత్తర బహుళ ప్రజా ప్రయోజన నిర్మాణం చేపట్టవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు, లేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ప్రజాక్షేత్రంలో పెద్ద ఎత్తున ప్రభుత్వానికి క్లబ్ స్వాధీనం అయ్యేంతవరకు పోరాటం ఆగదని ఆయన డిమాండ్ చేశారు.

ఈ ఆందోళనలో సిపిఐ నాయకులు పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న మామిళ్ల సాంబలక్ష్మి వీరవెల్లి రవి నర్రా శ్రావణ్ వెలుగు శ్రావణ్ ఎండి ఫాతిమా కేదాసు రమేష్ మేక వీరన్న ఎండి మహమూద్ వంకాయలపాటి చిరంజీవి మాలోతు రవీందర్ తోట రాజకుమారి, ఎర్రోజు పద్మ పురం భాగ్యమ్మ మంద శంకర్ తండా శ్రీనాథ్ నక్క నాగార్జున మిరియాల మల్లికార్జున్ తోట రమేష్ బల్లెం శ్రీకాంత్ మెతుకు కుమార్ కొండమీది రవి హర్షవర్ధన్ వికాస్ ముడుసు రాణి కొండమీది రవి దొనికిని రమేష్ నటరాజు జానీ బోల్ల భద్రయ్య గార రవిచంద్రబోస్ తండ మాధవి, పాల్గొన్నారు.



# అసత్యపు ప్రచారాలు మానుకో పుట్ట మధు

- అతిథిగా వస్తే అధికారిగా వచ్చాడంటావా..
- కండువలు వేసే నైజం మీది సాలువతో సత్కరించేది మా సంస్కారం
-పరామర్శకు వచ్చిన వారిని సన్మానిస్తే తప్పా..
-దళిత అధికారులను కించపరిచే నువ్వు బీసీ వాదివా..
- మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 28 అక్షరం న్యూస్:** మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు ప్రజలలో వస్తున్న ఆదరణ చూడలేక రాజకీయ లబ్ధి కోసమే పుట్ట మధు బి ఆర్ ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ అన్నారు. శనివారం రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలోని మండల అధ్యక్షుడు రోడ్డ బాపన్న ఆధ్వర్యంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంథని ప్రాంత అభివృద్ధి ప్రదాత రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కంటి శస్త్ర చికిత్స చేసుకున్న నన్ను పరామర్శించడానికి వచ్చిన నేపథ్యంలో ఆయన వెంట అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వందల సంఖ్యలో వచ్చి కలిసారని ఆ సందర్భంలో వచ్చిన అధికారులు సన్మానిస్తే ఓర్వలేని మంత్రి టిఆర్ఎస్ నాయకుడు పుట్ట మధుకర్ లేనిపోని ఆరోపణలు చేస్తున్నాడని ఆయన అన్నారు ఆయనకు నాగ పల్లి గ్రామానికి చెందిన పూదరి సత్యనారాయణ గౌడ్ స్క్రిప్ట్ రాసిస్తే ఆయన చదువుతున్నాడని ఆరోపించారు. అదేవిధంగా నువ్వు ప్రతిరోజు బీసీ వాదం ఎత్తుకొని మాట్లాడుతుంటావు దళిత అధికారులను సన్మానిస్తే నీ కుళ్ళుబుద్ధి బయట పెట్టుకుంటున్నావని, దళితులంటే చిన్నచూపా ఇదే నీ బీసీ వాదమా అని ఆయన అన్నారు. అలాగే గట్టు వామన్ రావు దంపతుల హత్య అనంతరం నువ్వు 15 రోజులు ఎక్కడ దాక్కున్నావు మాకు తెలుసు అని నువ్వు ఏ విధంగా బయటికి వచ్చావో కూడా తెలుసు అని ఆ రహస్యాన్ని కూడా 15 రోజుల లోప బయట పెడతామని అన్నారు. అలాగే నేను గతంలో కాంగ్రెస్ పార్టీ టికెట్ పై జెడ్పిటిసి గా పోటీ చేసి ఓడిపోయానని రాజకీయంగా గెలుపు ఓటమిలు సహజమని, నేను వార్డ్ మెంబర్ గా పోటీ చేశానని ఇష్టమున్నట్టుగా మాట్లాడుతున్నావని, నేనెప్పుడూ వార్డ్ మెంబర్గా పోటి చేయలేదని, నిజాలు తెలుసుకొని జాగ్రత్తగా మాట్లాడాలని ఆయన హెచ్చరించారు. అలాగే సెంటినరీ కాలనీ టౌన్ అధ్యక్షుడు కాటం సత్యం బేగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు టక్కు శంకర్ మాట్లాడుతూ, పుట్ట మధుకర్ దళిత అధికారులపై అవాకులు చవాకులు పేలితే నీకు పుట్టగతులు ఉండయని, నువ్వు ఎన్నిసార్లు శ్రీధర్ బాబు పై పోటీ చేసిన గెలవలేవని అందుకే మతిభ్రమించి మాట్లాడుతున్నావని వారన్నారు. అదేవిధంగా నాగేపల్లి మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య మాట్లాడుతూ, వేరే వారు రాసిచ్చిన స్క్రిప్ట్ మాట్లాడుతూ, పుట్ట మధు రోజు రోజుకి రాజకీయంగా దిగజారి మాట్లాడుతున్నాడని వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ఆయన అన్నారు. అలాగే నీ అనుచరుడు పూదరి సత్యనారాయణ పై కేసులు పెడుతున్నారని ఆరోపిస్తున్నారని, చేసిన తప్పులకు పోలీసులు కేసులు పెడతారని ఆయన అన్నారు. ఇప్పటికైనా మీ పద్ధతులు మార్చుకొని శ్రీధర్ బాబు చేసే అభివృద్ధికి తోడు రావాలని ఆయన హితువు పలికారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య, ముత్తారం మండల మాజీ జెడ్పిటిసి మైద%శీ% భారతి వరప్రసాద్, నాయకులు బర్ల శ్రీనివాస్, కాటం సత్యం, ముస్త్యాల శ్రీనివాస్, గంట వెంకటరమణారెడ్డి, ఎల్లే రామ్మూర్తి, ఎస్ డి అన్వర్, తులసి రామ్, అట్టే తిరుపతి రెడ్డి, వేగోల శ్రీనివాస్ గౌడ్, చిందం మహేష్ , మైద%శీ% బుచ్చయ్య, కండె పోషం, మట్ట రాజ్ కుమార్, సందెల కుమారస్వామి, బండారి సదానందం, సట్ల రాజ్ కుమార్, ఆరెల్లి కొమరయ్య గౌడ్, ఉడుత శంకర్, గొల్లపల్లి రాయమల్లు, పొన్నం తిరుపతి గౌడ్, కుంట చక్రి, బొజ్జ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను పరిశీలించిన నిర్వహణ అధికారి



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), డిసెంబరు 28, అక్షరం న్యూస్.**
జిల్లా పరిషత్ ముఖ్య కార్యాలయ నిర్వహణ అధికారి కె నరేందర్ శనివారం రోజు సుల్తానాబాద్ మండలం లోని నీరుకుల్ల గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. సుల్తానాబాద్ గ్రామీణ మండల పరిధిలో మొత్తం 11268 ఇండ్లకు గాను 5400 ఇండ్ల సర్వే పూర్తి చేశారు. దీంతో దాదాపు 95 శాతం సర్వే పూర్తయింది. కొన్ని గ్రామాలలో దరఖాస్తు చేసుకున్న వారు అందుబాటులో లేనందున సర్వే పూర్తి కాలేదు.అందుబాటులో లేని దరఖాస్తుదారులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి 31వ తేదీ లోపల సర్వే పూర్తి చేయాలని సీ.ఈ.ఓ ఆదేశించారు. అనంతరం 17 లక్షల జిల్లా పరిషత్ నిధులతో సుల్తానాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరుగుతున్న పాఠశాల మరమ్మత్తు పనులను సీ.ఈ.వో. జిల్లా పరిషత్ కె నరేందర్ పరిశీలించారు. పనులు నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు

ట్రాఫిక్ ఎస్.ఐ రవికాంత్.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), డిసెంబరు 28, అక్షరం న్యూస్.**
మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని ట్రాఫిక్ ఎస్. ఐ రవికాంత్ అన్నారు, శనివారం సుల్తానాబాద్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో ట్రాఫిక్ సి.ఐ అనిల్ ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా పలు వాహనాలను ఆపి, వాహనాల పత్రాలను పరిశీలించారు, రాంగ్ రూట్లో ప్రయాణాలు నేరమని , వాహనదారులు రాంగ్ రూట్లో దొరికితే కేసులు నమోదు చేస్తామన్నారు. వాహనాలకు సంబంధించి అన్ని పత్రాలు కలిగి ఉండాలన్నారు, వాహనాలు నడిపేటప్పుడు మెల్లగా వెళ్లాలని, అతివేగంతో ప్రయాణిస్తే ప్రమాదాల బారినపడి కుటుంబ పరంగా, ఆర్థికపరంగా నష్టపోతారని అన్నారు , వాహనాలు జాగ్రత్తగా నడిపి గమ్యం చేరుకోవాలని వాహనదారులకు సూచించారు, ఎస్సై రవికాంత్ వెంట సిబ్బంది ఉన్నారు.

## ప్రతిమ హాస్పిటల్ సేవలను వినియోగించుకోండి

-ఆసుపత్రి ఉచిత బస్సు పునరుద్ధరణ



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 28 అక్షరం న్యూస్:**
కరీంనగర్ ప్రతిమ ఆసుపత్రి సేవలు వినియోగించుకోవాలని ఆస్పత్రి మార్కెటింగ్ మేనేజర్ కే. కౌశిక్, అసిస్టెంట్ మేనేజర్ రాజేందర్ లు కోరారు. శనివారం రామగిరి మండలంలో పలు గ్రామాలలో మార్కెటింగ్ టీం పర్యటించి ఆసుపత్రి సేవల గురించి తెలియజేశారు.మంథని పరిసర ప్రాంత ప్రజలకు గత కొద్ది రోజులుగా ప్రతిమ ఆసుపత్రి ఉచిత బస్సు నిలిపివేయడం జరిగింది. తిరిగి ఈ నెల 26 వ తేదీ నుండి పునరుద్ధరించబడిందని తెలిపారు.. కావున ప్రతిమ ఆస్పత్రి ఉచిత బస్సులో వచ్చే పేషెంట్లు ప్రతిరోజు ఉదయం 8 గంటలకు మంథని ఫైర్ స్టేషన్ వద్దకు రాగలరు. తమ వెంట రేషన్ కార్డు తెలుపు కార్డు తీసుకొనిరాగలరు. మరిన్ని వివరాలకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సదానందం 9705309496, పౌండేషన్ రాజు కుమార్ 6281840860 నంబర్లను సంప్రదించగలరని తెలిపారు. ప్రతిమ హెల్త్ ప్యాకేజీల కింద తల్లి బిడ్డ సంరక్షణ పథకం, గ్యాస్ట్రోఎంటరాలజీ హెల్త్ ప్యాకేజ్, హార్ట్ హెల్త్ ప్యాకేజ్, డయాబెటిక్ హెల్త్ ప్యాకేజ్, యూరాలజీ హెల్త్ ప్యాకేజీలు ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షనర్లకు మెడికల్ సౌకర్యం కలదని తెలిపారు. ఈ కార్యక్రమంలోప్రెస్ క్లబ్ నాయకులు పీవీరావు, కొండ్ర సుకుమార్, కాపర్తి అభిలాష్, స్థానిక నాయకులు బుడిగే క్రాంతి,ఒర్రె సురేష్, చిలువేరివెంకటేష్,ప్రతిమ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ జనగామ. సదానందం,నాగరాజు, రాజకుమార్,సైయ్యదు హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## దుకాణ సముదాయాల నిర్మాణానికి అనుమతులు



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 28**
పురపాలక సంఘ పరిధిలోని ప్రభుత్వ భూములో దుకాణ సముదాయాల అనుమతి ఇవ్వాలని పురపాలక సంఘ చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి కోరారు. శనివారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ను కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ను పురపాలక సంఘ పాలకమండలి సభ్యులతో కలిసి చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. అనంతరం మరి మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలోని కోసి క్లబ్, కన్యకా పరమేశ్వరి దేవాలయం సమీపంలో గల ప్రభుత్వ భూముల్లో చిరు వ్యాపారులకు దుకాణ సముదాయాలను ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు. ఇట్టి స్థలం ఖాళీగా ఉండడం వల్ల ఎంతో విలువైన ఇట్టి అన్యాక్రాంతమవుతున్నాతున్నా తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుమతిస్తే ఇట్టి ప్రాంతాలలో దుకాణ సముదాయలను నిర్మాణం చేసి, చిరు వ్యాపారులకు అద్దెకు ఇవ్వడం వల్ల పురపాలక సంఘ ఆదాయం సమకూర్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన వారిలో పురపాలక సంఘ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, పాలకమండలి సభ్యులు ఎడ్ల వేణు, చిట్యాల జనార్ధన్, తదితరులు ఉన్నారు.

## అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ ఏర్పాటు

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 28.**



అమరవీరుల త్యాగ ఫలితం గానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని నాటి తెలంగాణ ఉద్యమకారులు జేరిపోతుల వెంకన్న, కూనపురి నీలేష్ రాయులు తెలిపారు. నాటి త్యాగాలను స్మరించుకుంటూ శనివారం జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద తమ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2009 డిసెంబర్ 28న నాటి కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ చేపట్టిన దీక్షకు 2009లో ఆమరణ నిరాహార దీక్ష చేస్తే నాటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటుకు మేము అనుకూలమని ప్రకటన చేశారు. అట్టి ప్రకటనను తర్వాత మళ్లీ డిసెంబర్ 23న తెలంగాణ ఏర్పాటు ప్రకటన వెనక్కి తీసుకోవడం జరిగింది అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రకటన నిర్ణయాన్ని నిరసిస్తూ మానుకోట నాటి ఉద్యమకారులు అప్పటి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జేరిపోతుల వెంకన్న అర్బన్ టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు కూనపురి నీలేసి రాయ్ బీసీ సంఘం నాయకులు కారింగుల దాసు ముగ్గురు మానుకోట స్థానిక నెహ్రూ సెంటర్లో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. నాలుగు రోజుల ఆమరణ నిరాహార దీక్షలో ఉండగానే తమను అరెస్ట్ చేసి సబ్ జైల్ తరలించడం జరిగింది తెలిపారు. దీక్ష చేపట్టి నేటికీ 13 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నాటి ఉద్యమకారులు నేడు మానుకోట అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి నాటి త్యాగాలను గుర్తు చేసుకున్నారు.

## రఘునాథపల్లిలో ఈజీఎస్ సామాజిక తనిఖీ ప్రజా వేదిక



**జనగామ జిల్లా/రఘునా థపల్లి/( అక్షరం న్యూస్), డిసెంబరు 28:**
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో ఎలాంటిఅవకతవకలు, అక్రమాలు జరుగకుండా పారదర్శకంగా నిర్వహించాలని ఈజీఎస్ అడిషనల్ పిడి చంద్రశేఖర్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో శనివారం జరిగిన ఈజీఎస్ సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మండలంలో 1-4-2023 నుండి 31-3-2024 వరకు ఉపాధి హామీ కూలీలకు రూ.6 కోట్ల 41 లక్షల 7 వేల 212 చెల్లించినట్లు, అలాగే మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ.38 లక్షల 20 వేల 536 ఖర్చు చేసినట్లు తెలిపారు. మొత్తం మం డలంలో ఈజీఎస్ పథకం కింద 12 నెలలకు గాను రూ.6 కోట్ల 79 లోల 27 వేల 748 ఖర్చు చేసినట్లు వివరించారు. కార్య క్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్ రెడ్డి, ఎంపిడీవో గార్లపాటి శ్రీనివాసులు, ఎస్ఆర్పి మౌనిక, విజిలెన్స్ అసిస్టెంట్ మేనేజర్ జి.సంధ్య. అంబుస్ మెన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## వర్ధ బోయిన పుల్లయ్య కి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 28 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండల పరిధిలోని మల్లవరం గ్రామానికి చెందిన వర్ధ బోయిన పుల్లయ్య ఇటీవల మృతి చెందారు. ఆయన దశదిన కార్యక్రమం శనివారం మల్లవరం గ్రామంలో స్వగృహం నందు నిర్వహించారు. కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ హాజరై, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్. తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్, జనరల్ సెక్రెటరీ రవీంద్ర, ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య అంజయ్య, బుచ్చిబాబు, జమాల్ తదితులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నసంతర్పణ





**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), డిసెంబరు 28, అక్షరం న్యూస్.**
సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రినగర్ లో శనివారం రోజు ఎమ్మెల్యే విజయ రమణారావు అయ్యప్ప స్వామికు ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప స్వామి మాలధారులకు, భక్తులకు అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు.అనంతరం ఎమ్మెల్యే అయ్యప్ప స్వామి నూతన సంవత్సరం క్యాలెండర్ లను ఆవిష్కరించారు.ఈ సంధర్భంగా అయ్యప్ప గురు స్వాములు, మండప నిర్వాహకులు ఎమ్మెల్యే విజయ రమణారావు ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, ఏ.ఎం.సీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మాజి ఏ.ఎం.సీ ఛైర్మన్ సాయిరి మహేందర్, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, మండల కమిటీ అధ్యక్షుడు చిలుక సతీష్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గురుస్వాములు, తదితరులు పాల్గొన్నారు.

## హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్) డిసెంబరు 28:**
ఆరు గ్యారెంటీలతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని, వాటిని అమలు చేయ డంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఊడుగుల రమేష్ అన్నారు. మండలంలోని కోమల్లలో శనివారం జరిగిన 188, 189వ బూత్ కమిటీ ఎన్నికలకు ఊడుగుల రమేష్ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించారు. బూత్ కమిటీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయిన బాల్నె వెంకటయ్య, వల్లాల శ్రీనివాసకు రమేష్ నియమాక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్, మంద వెంకటేషం యాదవ్. వల్లాల ఉపేందర్, బండి యాదగిరి, మంద రాములు, మహిపాల్ రెడ్డి, నరేష్, రవి, చందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 28, అక్షరం న్యూస్.**
లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జనవరి 2 న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ ప్రతినిధి ,మట్టేటి సంజీవు కుమార్, పూసల సాంబమూర్తి, పిట్టల వెంకన్న, డిస్టక్ చీఫ్ కో ఆర్డి నెటర్ వలస నీలయ్య తెలిపారు. కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీవాణి జూనియర్ కళాశాలలో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం రెండున్నర గంటల వరకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తారని అలాగే కంటి ఆపరేషన్ అవసరం ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్ సైతం నిర్వహిస్తారని ఆపరేషన్ అవసరమైన వారు ఆధార్ కార్డు తెల్ల రేషన్ కార్డ్ తీసుకొని రావాలని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినిగా చేసుకోవాలని కోరారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్ష

### - డిమాండ్లు పరిష్కరించకుంటే నిరవధిక సమ్మె తప్పదు... -నిరసన దీక్షలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జమలయ్య..



**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/డిసెంబర్ 28/అక్షరం న్యూస్ :** గ్రామ పంచాయతీ కార్మికులతో వెట్టిచాకిరి చేయించుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించడంలో గతప్రభుత్వంకు తీరునే ప్రదర్శిస్తూ ప్రస్తుత ప్రభుత్వం కూడా అదేరీతిలో వివక్షత ప్రదర్శిస్తోందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య ఆరోపించారు. డిమాండ్ల పరిష్కారంకోరుతూ కార్మిక సంఘాల జేఏసి పిలుపుమేరకు బస్టాండు సెంటర్లో నిరసన దీక్ష చేపట్టారు. ఈ శిభిరాన్ని ప్రారంభించిన అనంతరం జమలయ్య మాట్లాడుతూ కనీస వేతనాలు అమలు చేయాలని ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నో ఉద్యమాలు నిర్వహించినప్పటికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని విస్మరించి ఆ ఉద్యమాల పట్ల నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతంలో పారిశుద్ధ్య నిర్వహణ, ప్రజల కనీస అవసరాలు తీరుస్తున్న కార్మికులకు చట్టబద్దమైన వేతనాలు అమలు చేయకుండా వారి శ్రమను దోచుకుంటున్నారని, కార్మికులకు పనిభద్రత కరువవుతోందన్నారు. కనీస వేతనం 26 చెల్లించాలని, ప్రభుత్వం జారీ జీవో ప్రకారం స్వీపర్లకు రూ.15వేలు, ఇతర విధులు నిర్వహిస్తున్న కార్మికులకు రూ.19,500లు చెల్లించాల్సి ఉండగా ఈ జీవో ఎక్కాడా అమలుకు నోచుకోవడం లేదని, ప్రమాదం జరిగి మృతిచెందిన, గాయాలపాలవుతున్న కార్మికులకు ప్రభుత్వం ఎలాంటి భరోసా ఇవ్వడం లేదన్నారు. మల్టిపర్పస్ విధానంతో కార్మికులకు ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ప్రమాద భీమా, గ్యాట్యూటీ, సెలవుల అమలు, గుర్తింపు కార్డులు, కార్మిక చట్టాల అమలు వంటి న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో నిరవధిక సమ్మె తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో మాచర్ల శ్రీనివాస్, ఎండి యూసఫ్, దుంపల అమర్నాథ్, కిషోర్ కుమార్, సలీం రామకృష్ణ, మంజుల, షరీఫ్, ప్రవీణ్, వంశీ, శ్రీకాంత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలి

### -కనీస వేతనం 26 వేలు చెల్లించాలి...
### - సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు...



**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/లక్ష్మిదెవిపల్లి/డిసెంబర్అ 28/అక్షరం న్యూస్ :** స్థానిక లక్ష్మీదేవి పల్లి మండలంలో గత రెండు రోజులుగా గ్రామపంచాయతీ కార్మికుల టోకెన్ సమ్మె చేస్తున్న శిబిరాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు సందర్శించి, గ్రామ పంచాయితీ కార్మికుల కు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వెట్టి చాకిరి చేస్తూ.. తమ శ్రమను ధారాపోస్తూ... గ్రామాన్ని, గ్రామ ప్రజల్ని, కాపాడుతున్న పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచకుండ కాలయాపన చేయడం సరైంది కాదన్నారు. కార్మికులకు గుదిబండగా మారిన మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని చేపడతామని, కార్మికులకు అండగా ఉంటామని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 12,790 గ్రామపంచాయతీలో సుమారు 60 వేల మంది పైచిలుకు గ్రామపంచాయతీ కార్మికులు, ఉద్యోగులు, పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధిలైట్లు, డంపింగ్ యార్డ్స్ ,హరితహారం, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, డ్రైవర్లుగా, ఆఫీసు నిర్వహణ తదితర కేటగిరిలో పనిచేస్తున్న వారందరినీ పర్మినెంట్ చేయాలని వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని మధు డిమాండ్ చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని వేతనాలు పెంచుతామని జీవో నెంబర్ 51 ని సవరించి సమస్యలు పరిష్కరిస్తామని ప్రగల్బాలు పలికిన గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దిగే వరకు పోరాటం చేసిన చరిత్ర కాంట్రాక్టు కార్మికులకు ఉందని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించే విధంగా అసెంబ్లీలో చర్చించాలన్నారు. వారు చేస్తున్న పని ఆధారంగా పర్మనెంట్ చేసి వేతనాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించి బకాయిలు పడ్డ వేతనాలని చెల్లించాలని అన్నారు . జీవో నెంబర్ 60 ప్రకారం కేటగిరీల వారీగా జీతాలు తక్షణమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకే కార్మికుడికి అన్ని రకాల పనులు చేపిస్తుండడం వల్ల పని భారం అవుతుందని , తెలియని పనిని ఇవ్వడం వల్ల ప్రమాదాలకు గురై మరణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇల్లు ఇళ్ల స్థలాలు కేటాయించి గ్రామపంచాయతీ కార్మికులను ఆదుకోవాలని వారు కోరారు . అనారోగ్యానికి గురైన కార్మికులకు ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబానికి ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు నేడు రేపు జరుగుతున్న గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనియన్లు జాయింట్ యాక్షన్ గా ఏర్పడి పోరాటం కొనసాగిస్తున్నాయని కార్మికుల పక్షాన యూనియన్లు అన్నీ కలిసి పోరాటానికి సిద్ధమవుతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని లేదంటే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డి వీరన్న, కమిటీ సభ్యులు భూక్య రమేష్, జిల్లా నాయకులు లిక్కి బాలరాజు, గ్రామపంచాయతీ కార్మికులు తేజావత్ వెంకన్న, రాంబాబు, ఏసోబు, ప్రదీప్, సుబ్బారావు, ఆదిలక్ష్మి, లాల్ సింగ్ ,నరేష్, మోహన్, బొల్లెం నారాయణ తదితరులు పాల్గొన్నారు

# కూనంనేని సమక్షంలో 20 కుటుంబాలు సిపిఐలో చేరిక

### ఏజెన్సీ గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం : కూనంనేని

**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/ లక్ష్మిదేవిపల్లి/ డిసెంబర్ 28/ అక్షరం న్యూస్ :**

లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని ఉమ్మడి రేగళ్ల గ్రామపంచాయతీకి చెందిన 20 కుటుంబాలవారు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సమక్షంలో చేరారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో వీరికి పార్టీ ఎర్ర కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐని జనం ఆదరిస్తున్నారని, ఇది ప్రజలకు పార్టీ అందిస్తున్న సేవల ఫలితమేనని అన్నారు. నూతనంగా చేరుతున్న నాయకులు ప్రజాసంఘాల్లో భద్రతలు తీసుకొని సేవలందించడం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. రేగళ్ల, పరిసర గ్రామాలను అన్నివిధాలా అభివృద్ధి చేస్తానని, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. గ్రామీణ రహదారులు, విద్యుత్, అంతర్గత రోడ్లు, త్రాగు, సాగు నీరు అందించేందుకు నిత్యం కృషి జరుగుతోందన్నారు. మారినేని మాధవరావు, షేక్ పాషా, దళవాయి వినయ్, శెట్టుపల్లి శివాజీ, షేక్ అన్వర్ పాషా, వాసం శివకృష్ణ, పడిగ అభిలాష్, వట్టం హరి, గంగుల రమేష్, దడవాయి వెంకటేశ్వర్లు తదితరులు సిపిఐలో చేరినవారిలో వున్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, నాయకులు కంటెం శ్రీనివాసరావు, వెంకటనర్సయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




# ఆరోగ్యం- మహాభాగ్యం

## కుర్తా డిజైను వెనక్కీ చేరింది

అందమైన పెండెంట్లు చేతిపైన చేరిపోతే... ప్రత్యేక సందర్భాలకు ఎంచుకునే కుర్తాలు ఇంకాస్త వైవిధ్యంగా వచ్చేస్తే... మెళ్లో వేసుకునే గొలుసు జుట్టుకు సింగారమైతే...నలుగురిలో మనమే ఫ్యాషన్ ఐకాన్‌గా మారిపోతాం కదూ... ఆ గుర్తింపును తెచ్చేందుకే ఫ్యాషన్ మాంత్రికులు కొన్ని ప్రయోగాలు చేస్తున్నారిప్పుడు. బ్లవుజుల్ని కుట్టించుకుంటున్నప్పుడు చేతులకు ఫలానా డిజైను ఉండాలనీ.. వీపుభాగంలో టాజిల్స్ పెట్టాలనీ, డోరీ కావాలనీ.. ఎంబ్రాయిడరీవర్క్ చేయాలనీ.. రకరకాలుగా చెప్పేస్తుంటాం కదూ. ఇప్పుడు అదే వర్క్‌ను కుర్తాల వీపు భాగానికీ చేయించుకుంటున్నారు ఫ్యాషన్ ప్రియులు. అంటే - ప్రత్యేక సందర్భాల్లో ఎంచుకునే కుర్తాలకు ముందువైపు ఎంత వర్క్ చేసినా... వెనుకవైపు దాదాపు సాదాగానే వదిలేస్తుంటారు డిజైనర్లు. అలా వదిలేయకుండా ఏదో ఒక వర్క్ చేస్తే... లుక్ అదిరిపోతుందనే ఉద్దేశంతో కుర్తా వీపుభాగంపైన ఇలా ఎంబ్రాయిడరీ వర్క్ చేయించుకుంటున్నారు. అక్కడితోనే ఆగిపోకుండా డోరీలకు బదులుగా రకరకాల టాజిల్స్‌నూ పెట్టించేసుకుంటున్నారు. ఈ కుర్తాలన్నీ అలా డిజైను చేసినవే. పెండెంట్ టాటూలు నచ్చాయా...చిన్నగా ఉండి, రంగురంగుల్లో మెరిసే పెండెంట్లు సాదా చెయిన్లకు మంచి కాంబినేషన్ అవుతాయి కదూ. అలాంటి రంగురంగుల పెండెంట్లే ఇప్పుడు చేతులపైనా చేరిపోతున్నాయి. అదెలాగంటారా... టాటూల్లో కొత్తగా వచ్చేస్తున్న ట్రెండ్‌లో భాగంగా రంగురాళ్లను పోలిన టాటూలను పెండెంట్ రూపంలో శరీరంపైన వేయించుకునేందుకు ఆసక్తి చూపిస్తోంది ఈతరం. 'జ్యువెలరీ పెండెంట్ టాటూ'ల పేరుతో పిలుస్తున్న వీటిని చూసినప్పుడు అచ్చంగా రంగురంగుల రాళ్ల పెండెంట్లను శరీరంపైన అలా ఎలా పడిపోకుండా అతికించుకున్నారబ్బా అనేంత సహజంగా కనిపిస్తాయివి. ఆ లుక్‌ను తీసుకొచ్చేందుకు టాటూ ఆర్టిస్టులు కూడా అలాంటి రంగుల్ని ఎంచుకుంటూ వాటికి బంగారు నగిషీలను అద్దుతూ త్రీడీలుక్ తెచ్చేందుకు రెడీ అయిపోతున్నారు. తలకీ ఉన్నాయి చెయిన్లు... పిల్లల జుట్టుకు పెట్టేందుకు హెయిర్‌బ్యాండ్లు ఎప్పటినుంచో అందుబాటులో ఉన్నాయి. ఒకప్పుడు కేవలం రంగురంగుల్లోనే వచ్చిన ఆ హెయిర్‌బ్యాండ్లు సైతం ఈతరం మెచ్చేలా మెత్తని వస్త్రంతో, బొమ్మలతో, పూసలతో, చీకట్లో వెలిగే విధంగా.. ఇలా బోలెడన్ని మోడళ్లలో రావడమూ తెలిసిందే. ఇప్పుడు ఆ హెయిర్‌బ్యాండ్‌లనే ఇంకాస్త మార్చి.. ఇదిగో ఇలా పెద్దవాళ్లకోసం తయారుచేస్తున్నారు ఫ్యాషన్ డిజైనర్లు. 'హెడ్‌చెయిన్స్' పేరుతో వస్తున్న వీటికి ఎలాస్టిక్ లేదా హుక్స్ ఉంటాయి. దాంతో ఇవి చూడ్డానికి బ్రేస్‌లెట్‌లా చిన్నసైజు నెక్లెస్‌ల మాదిరిగా కనిపిస్తాయి. వీటిని తలపైన హెయిర్‌బ్యాండ్ తరహాలో పెట్టుకుని హుక్కుల్ని జుట్టుకు తగిలించుకుంటే సరిపోతుంది. ఈ హెడ్‌చెయిన్లలో సాదా డిజైనుతోపాటు.. కుందన్లూ రంగురంగుల రాళ్లూ ముత్యాలూ పొదిగినవీ.. వంటివెన్నో ఉన్నాయి.





## ఒక్క పండు.. వందల లాభాలు..

### -డైలీ పరగడుపున తీసుకుంటే మైండ్ బ్లోయింగ్ అంతే..



దానిమ్మ పండులో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. అందుకే.. దానిమ్మ పండును తినాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. దానిమ్మలో కేలరీలు, కొవ్వు తక్కువగా ఉంటాయి. ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు అధికంగా ఉంటాయి. పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి.. దానిమ్మపండులోని పాలీఫెనాల్స్ మీ గుండెను, రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచడంతోపాటు.. వ్యాధుల నుంచి రక్షిస్తాయి. అందుకే.. దానిమ్మపండును పోషకాల పండుగా పేర్కొంటారు. రోజూ ఒక దానిమ్మపండును తినడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు చేకూరుతాయి..పోషకాలు పుష్కలంగా ఉండే దానిమ్మ పండ్లను తినడం వల్ల శరీరానికి అవసరమైన విటమిన్-సి, ఫోలేట్, పొటాషియం అందుతాయి. దానిమ్మలో చర్మాన్ని అందంగా మార్చే గుణాలు కూడా ఉన్నాయి. అయితే.. సాధారణంగా తినడంతో పోలిస్తే.. ఖాళీ కడుపుతో తింటే బోలెడన్ని ప్రయోజనాలు కలుగుతాయని నిపుణులు పేర్కొంటున్నారు. దానిమ్మ గింజలతోపాటు.. జ్యూస్ కూడా చేసుకుని తాగొచ్చు.. ప్రతి రోజు ఉదయం ఖాళీ కడుపుతో ఒక దానిమ్మ గింజలను తినడం లేదా జ్యూస్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..దానిమ్మ తినడం వల్ల కలిగే ప్రయోజనాలు:రోజూ ఒక దానిమ్మ పండును ఖాళీ కడుపుతో తింటే శరీరంలో బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం తగ్గుతుంది.దానిమ్మను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఒత్తిడి, వాపు తగ్గుతుంది.దానిమ్మ గుండె జబ్బులు, క్యాన్సర్, మధుమేహంలో సహాయపడుతుంది.దానిమ్మలో యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి హృద్రోగులకు మేలు చేస్తాయి..శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను సమతుల్యం చేస్తుంది.రోజూ ఒక దానిమ్మపండు తింటే గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇది గుండెపోటు ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.దానిమ్మ బీపీ సమస్యను కూడా నియం త్రిస్తుంది.దానిమ్మలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఫైబర్ ప్రేగు కదలిక ప్రక్రియలో సహాయపడుతుంది. దీన్ని తీసుకోవడం వల్ల పేగులు శుభ్రమవుతాయి. ఇది జీర్ణవ్యవస్థలో వాపును తగ్గిస్తుంది.ఖాళీ కడుపుతో తింటే అల్సర్ సమస్య దూరమవుతుంది.దానిమ్మలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి మరియు శరీరంలో మంట నుండి ఉపశమనం కలిగిస్తుంది.పెద్దప్రేగు క్యాన్సర్‌ను నివారించడంలో సహాయపడే మూలకాలు కూడా దానిమ్మలో ఉన్నాయి.దానిమ్మ విటమిన్ సికి మంచి మూలం. ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. డైలీ తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దానిమ్మపండు తినడం వల్ల తెల్లరక్తకణాల పెరుగుదల మెరుగుపడుతుంది.దానిమ్మపండులో సన్ టానింగ్ నుండి రక్షించే సమ్మేళనాలు ఉన్నాయి.దానిమ్మపండు తినడం వల్ల మెదడు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.దీనిలోని శోథ నిరోధక లక్షణాలు క్యాన్సర్ లక్షణాలను దూరం చేయడంలో సహాయపడతాయి.నరాల సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించే గుణాలు దానిమ్మలో ఉన్నాయి.. రోజూ తినడం వల్ల మూత్రపిండాలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి.. ఇది కిడ్నీ సంబంధిత సమస్యలను దూరం చేయడంలో సహాయపడుతుంది.



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు... పట్లోళ్ల నాగిరెడ్డి



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 28 / అక్షరం న్యూస్
జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ గిరిధర్ రెడ్డి గెస్ట్ హౌస్ లో శనివారం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. జహీరాబాద్ అసెంబ్లీ అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటన్నారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ మాట్లాడుతూ భారతమాత ముద్దు బిడ్డ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ భారతదేశానికి అమూల్యమైన సేవలు అందించారన్నారు.

## బస్సులు సమయపాలన పాటించాలి డిపో మేనేజర్ ...జాకీర్ హుస్సేన్.



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 28 / అక్షరం న్యూస్
బస్సులు సమయపాలన పాటించాలని జహీరాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్ అన్నారు. శనివారం డిపోలో సిబ్బందితో గేట్ మీటింగ్ నిర్వహించారు. బస్సులు నెమ్మదిగా నడిపి ప్రయాణికులకు క్షేమంగా బస్టాండ్ లో వద్ద చేర్చాలని ఆన్నారు. ప్యాసింజర్ల పట్ల కండక్టర్లు పద్ధతిగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 40 మంది సిబ్బంది పాల్గొన్నారు.

## అమిత్ షా మంత్రి పదివికి రాజీనామా చేయాలి



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 28 / అక్షరం న్యూస్
జహీరాబాద్ నియోజకవర్గం బాగారెడ్డిపల్లిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎస్సి సెల్ అధ్యక్షులు బండి మోహన్ శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి కేంద్ర మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలన్నారు.

## అనునిత్యం ప్రజలకు అందుబాటులో అభిమాన నేత, అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మాణిక్ రావు





సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / డిసెంబర్ 28 /అక్షరం న్యూస్
ఝరాసంగం మండలంలోని ఝరాసంగం కుప్పా నగర్ గ్రామాలలో ఎమ్మెల్యే పర్యటించడం జరిగింది. ఈ సంధర్బంగా శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం తో కలిసి మాజి జెడ్పీటీసీ పండరినాత్, ఖలీల్ ,ఎస్కే సోహేల్ %ఽ% నాయకుల ఆహ్వానం మేరకు ( తేనేటి విందులో ) వారి నివాసాలలో పాల్గొని బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు , అనంతరం ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ నాయకులు ,కార్యకర్తలు సమిష్టి గా పని చేయాలని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజా సమస్యల పై ఎప్పటికప్పుడు పోరాడాలని కోరారు ......ఈ కార్యక్రమంలో మాజి మండల పార్టీ అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్, మాజి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్,పట్టణ అధ్యక్షులు ఏజాస్ బాబా,శంకర్, ప్రభు పటేల్ ,వెంకట్ రెడ్డి, జగదీశ్వర్, బషీర్ సాబ్,రాజ్ కుమార్ , దశ్రత్,రవికుమార్, డాక్టర్ నాగన్న..కప్పానగర్ లక్ష్మణ్ ,ఖలీల్,రాజు ,సతీష్ ,శ్రీధర్, శిరోమణి,నర్సింలు, సంగమేష్ , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాటేదాన్ మణికంఠ హిల్స్‌లో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ









### పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ గౌడ్

రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 28/ అక్షరం న్యూస్:
రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని కాటేదాన్ మణికంఠ హిల్స్ అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో మండల మండల మహాపడిపూజ కన్నుల పండుగ జరిగింది. అయ్యప్ప స్వామిని స్వామి మాలదారులు దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్వాములు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేపట్టారు. ఉదయం ఐదున్నర గంటలకు గణపతి హెూమం, మండల పూజా క్రతువుతో పడిపూజ ప్రారంభమైంది. అయ్యప్ప స్వామికి నెయ్యాభిషేకం, బస్మాభిషేకం పూజలను నిర్వహించారు. అనంతరం అలంకార ప్రియుడైన అయ్యప్ప స్వామి మూలవిరాట్ ను బంగారు ఆభరణాలు వివిధ పుష్పాలతో అలంకరించారు. ఈ సందర్భంగా అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో రాము గౌడ్ బృందం ఆలపించిన భజన గీతాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసన సభ్యులు ప్రకాష్ గౌడ్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డిలు హాజరై స్వామివారిని దర్శించు కున్నారు. మాజీ కార్పొరేటర్ టి ప్రేస్ దాస్ గౌడ్, రవికుమార్, వెంకటేష్, నర్సిరెడ్డి, అంజి, శ్రీనివాస్, బుచ్చయ్య, వివేక్, సోమ శ్రీనివాస్, మాధవరెడ్డి, రంగ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.





## నార్సింగి లో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ





రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 28/ అక్షరం న్యూస్: నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని నార్సింగిలో పరిటాల సుధాకర్ నివాసంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కన్నుల పండుగ జరిగింది. పూజారి శంకర్ భాను ఆధ్వర్యంలో పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప శరణం.. శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మ రణతో నార్సింగి ప్రాంత మంతా మారుమోగింది. అయ్యప్ప స్వామి పడిపూజలో కౌన్సిలర్లు లక్ష్మి ప్రవళిక కిరణ్, కౌన్సిలర్ ఉషారాణి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఎక్కడో ఉండరని, మాలాధారణ చేసిన ప్రతి వ్యక్తిలోనూ ఉంటారన్నారు. ఈ మహపడిపూజ మహెూత్స వానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మర ణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ కైరం కొండ వినోద్, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# అత్తాపూర్లో ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల క్రీడా పోటీలు





### ప్రారంభించిన మండల విద్యాధికారి శంకర్ రాథోడ్

రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 28/ అక్షరం న్యూస్: చిన్నప్పటినుంచి చదువుతోపాటు క్రీడల్లోనూ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనాలని రాజేంద్రనగర్ మండల విద్యాధికారి కె శంకర్ రాథోడ్ అన్నారు. ఈ మేరకు విద్యార్థులను తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. రాజేంద్రనగర్ మండల ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో అత్తాపూర్ రాంబాగ్ సమీపంలోని హైదరాబాద్ స్కాట్స్ హై స్కూల్ ఆవరణలో మండల స్థాయి క్రీడోత్సవాలను నిర్వహించారు. మొదటి రోజు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలను మండల విద్యాధికారి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శంకర్ రాథోడ్ మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులను ప్రోత్సహించేందుకు సంఘం చొరవ తీసుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టడం, తాను మొదటిసారిగా చూస్తున్నానని వివరించారు. యాజమాన్య సంఘం అన్ని పాఠశాలలను ఏకతాటిపైకి తీసుకువచ్చి క్రీడా పోటీలను నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. యాంత్రికంగా మారిన మానవ జీవితంలో సెల్ఫోన్ టీవీలో భాగమయ్యాయి అని, అవి దుష్ప్రభావాలను చూపుతున్నాయని అన్నారు. వాటికి చిన్నారులను, విద్యార్థులను దూరంగా ఉంచాలని సూచించారు. నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ చిన్నారులకు పోటీలు నిర్వహించడం ఫాన్సీ డ్రెస్ పోటీల్లో పోటాపోటీగా చిన్నారులు ప్రదర్శనలు ఇవ్వడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఎం ప్రభాకర్ చారి, ప్రధాన కార్యదర్శి జి శ్రావన్ కుమార్, కోశాధికారి ఎస్సార్ రజనీకాంత్, క్రీడా సాంస్కృతిక కార్యదర్శి వేణుగోపాల్, బోయ లక్ష్మణ్, డాక్టర్ సంజీవ, యాదగిరి, రాంబాబు, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ అంబేద్కర్ సేవలు దేశానికే ఆదర్శం

**సమత ఫౌండేషన్ నిర్వాహకురాలు దుర్గం ప్రమీల నగేష్**



జ్యోతి నగర్ఎన్టిపిసి, డిసెంబర్ 26: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సేవలు ప్రపంచానికే ఆదర్శనీయమని సమత ఫౌండేషన్ నిర్వాహకురాలు దుర్గం ప్రమీల నగేష్ అన్నారు. ఇటీవల మిలింద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా సిరొంచ పరివర్తన భవనంలో నిర్వహించిన మహనీయుల జాతర కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. డాక్టర్ అంబేద్కర్ నిమ్న జాతిలో పుట్టి ఎన్నో అవమానాలు ఎదుర్కొని, కృషితో, పట్టుదలతో, కష్టపడి ఉన్నత చదువులు చదివి ప్రపంచ దేశాలో జ్ఞాన జ్యోతిగా నిలిచారని కొనియాడారు. నవభారత నిర్మాణం కోసం రాజ్యాంగ అందించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అణగారిన వర్గాలకు, స్త్రీలకు రిజర్వేషన్లు కల్పించడం ద్వారా నేడు నేను ఒక ఉపాధ్యాయురాలు కాగలిగానని అన్నారు. నేనే కాదు ఎంతో మంది మహిళలు చట్టసభల్లో, వివిధ రంగాలలో వివిధ ఉద్యోగాల్లో ఉన్నారంటే కారణం బాబా సాహెబ్ ఇచ్చిన రాజ్యాంగమేనని అన్నారు. మాత రమాబాయి అంబేద్కర్ త్యాగం వెలకట్టలేనిదని, తన నలుగురు బిడ్డలకు పోషక ఆహార లోపంతో కోల్పోయినప్పటికీ, మనందరినీ తన బిడ్డలుగా అనుకొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లక్ష్యం చేరే దిశగానిరంతరం సపోర్టు చేసిందని తెలిపారు. అస్పృశ్యులైన శూద్రులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు విద్య లేక అధోగతి పాలయ్యారని విద్య ఒక్కటే మనందరి జీవితాలు మారుస్తుందని విద్యాలయాలు నెలకొల్పి మనందరికీ విద్యని అభ్యసింప చేయడానికి మహాత్మా జ్యోతిబాపూలే, క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలేలు ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నారని తెలిపారు. పెరియార్ ఇవీ రామస్వామి, నారాయణ గురు, సంతు గాడ్గే బాబా, భీర్సా ముండ, మాన్యవర్ కాన్సిరాం ఇలాంటి మహనీయులు ఎందరో తమ జీవితాలను మనందరి కోసం త్యాగాలు చేశారని వారు త్యాగాలను మనం మరవకుండా మన ముందు తరాలకు తెలియజేయాలని తెలిపారు.ఓ





## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

**కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి**

రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 28/ అక్షరం న్యూస్:

తెలంగాణ ప్రభుత్వం యువ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా చొరవ చూపుతుందని మణికొండ మునిసిపాలిటీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి అన్నారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సీఎం కప్ పోటీలలో రంగారెడ్డి జిల్లా స్థాయిలో మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న హరినాథ్ రెడ్డి సత్తాచాటాడు. పరుగు పందెం పోటీలో పాల్గొనడంతో పాటు లాంగ్ జంపులో మొదటి బహుమతిని సాధించాడు. ఈ మేరకు శనివారం హరినాథ్ రెడ్డిని కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి అభినందించారు. అనంతరం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నప్పటినుంచి చదువుతోపాటు క్రీడల పైన దృష్టి పెట్టాలని అన్నారు. ఈ మేరకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నిరంజన్, నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీరాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, గంగాధర్, శ్రావణ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సుందరయ్య కుటుంబానికి ప్రభుత్వం అండ..

**ఎంపీఓ కొండపల్లి శ్రీదేవి**





ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 28 (అక్షరంన్యూస్)

పంచాయతీ కార్మికుడు కొత్తపల్లి సుందరయ్య మృతి చెందటం పట్ల ఆ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తల్లాడ ఎంపీవో కొండపల్లి శ్రీదేవి అన్నారు. శనివారం సుందరయ్యా మృతదేహానికి ఆమె పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మట్టి ఖర్చుల నిమిత్తం 10వేల రూపాయలను అందించారు. ప్రభుత్వపరంగా వచ్చే వాటిని కుటుంబానికి అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. తల్లాడ మండల గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ అధ్యక్షుడు ఇమ్మడి రామకృష్ణ ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉపాధ్యక్షుడు బొగ్గుల కృష్ణారెడ్డి.మండలప్రధాన కార్యదర్శి. నల్లగట్ల లాజరు.సైదులు, దాసు, కృష్ణ, ఆరోను, బుజ్జి, ప్రభాకర్, వెంకటశ్వర్లు, తీరామలరావు, రమేష్, చిట్టి, రమేష్. మిగతా వర్కర్లు అందరు పాల్గొన్నారు. ఆమె వెంట సెక్రటరీ వెంకటేశ్వర్లు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



## జనవరి 6 లోపు మైనారిటీలు వృత్తి శిక్షణ కొరకు దరఖాస్తులు చేసుకోవాలి...

**జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కే. సత్యనారాయణ**

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 28 (అక్షరంన్యూస్)

జనవరి 6 లోపు మైనారిటీలు వృత్తి శిక్షణ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కే. సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో అర్హులైన మైనార్టీలు (ముస్లిం, సిక్కు, బౌద్ధులు, జైనులు పార్సికులు) నుండి వివిధ రంగాలలో వృత్తి శిక్షణ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 18-35 సంవత్సరాల లోపు ఇంటర్ ఆపైన చదివిన అర్హులైన మైనార్టీలు హార్డ్వేర్ అండ్ నెట్వర్కింగ్, ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ రంగాలలో మూడు నెలల కాల పరిమితి గల వృత్తి శిక్షణ కొరకు దరఖాస్తులు సమర్పించాలని, మైనారిటీల వార్షికాదాయం పట్టణ ప్రాంతాల్లో రెండు లక్షల లోపు, గ్రామీణ ప్రాంతాల్లో లక్షా యాభై వేల లోపు ఉండాలని తెలిపారు.అర్హత గల మైనారిటీ అభ్యర్థులు కలెక్టరేట్ రెండవ అంతస్తు లోని ఎస్-29 లోని జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ, ఖమ్మం కార్యాలయంలో జనవరి 6 లోపు దరఖాస్తులు సమర్పించాలని, దరఖాస్తుతో పాటు ఆదాయ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, విద్యార్హత సర్టిఫికెట్లు, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జత పరచాలని, ఇతర వివరాలకు 9704003002 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎన్ టి పి స వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

జ్యోతినగర్ ఎన్ .టీ.పి.సి. వైకుంఠపురం లోని శ్రీ భూ నీలా సమేత శ్రీ వేంకటేశ్వర వారి ఆలయం లోశ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామివారి మంగళా శాసనాలతో జరుగు శ్రీ ధనుర్మాస వ్రత మహోత్సవం లో భాగంగా ఆలయ అర్చకులు శ్రీమాన్ వానమామలై రామా చార్యులు, శ్రీమాన్ జయేంద్ర చార్యులు ఆధ్వర్యం లో ,శనివారం సాయంత్రం శ్రీ ఆండాళ్(గోదా)దేవి అమ్మవారికి స్త్రీ మూర్తులు జ్ఞాన వైరాగ్య సిద్ధ్యర్థం సుమంగళి ద్రవ్యాలు,సారే వస్తువులు సమర్పించే కార్యక్రమం అంగ రంగ వైభవంగా జరిగింది.ఈ మహోత్సవం లో శ్రీమాన్ వంశీ కృష్ణమా చార్యులు, శ్రీమాన్ భరద్వాజ్ , శ్రీమాన్ రాజనరేందర్ శర్మ , వికాస తరంగిని సభ్యులు,శ్రీ విష్ణు సహస్రనామ సమితి సభ్యులు మరియు భగవద్ బంధువులు పి పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారు వేము నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కోట వేణు గౌడ్





రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 28/ అక్షరం న్యూస్: నార్సింగి మార్కెట్ కమిటీ అభివృద్ధికి చొరవ చూపుతున్నానని మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు గౌడ్ అన్నారు. శనివారం ముఖ్యమంత్రి సలహాదారులు వేము నరేందర్ రెడ్డిని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ అభివృద్ధికి చేపడుతున్న అంశాల గురించి చర్చించారు. అనంతరం వేణు గౌడ్ మాట్లాడుతూ.. మార్కెట్ కమిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ మేరకు ప్రభుత్వం సైతం చొరవ చూపుతోందని వివరించారు.

## సైబర్ నేరాలు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి

**అవగాహన కార్యక్రమంలో రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసిపి బాలాజీ**



రంగారెడ్డి/ రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 28/ అక్షరం న్యూస్:

ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు సైబర్ నేరాల పట్ల అవగాహనను కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసిపి బాలాజీ సూచించారు. ఈ మేరకు రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అరాంఘర్ చౌరస్తాలో ప్రజలకు ఇన్స్పెక్టర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, ట్రాఫిక్ సిబ్బంది అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో పెరిగిపోతున్న నేరాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. దీంతోపాటు ట్రాఫిక్ నిబంధనలను సైతం తెలుసుకోవాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు తెలియకపోతే అనేక ప్రమాదాలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని దీంతో ప్రమాదాల తీవ్రత పెరుగుతుందని అన్నారు. ఈ మేరకు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలు సైతం విపరీతమవుతున్న క్రమంలో తెలియని వ్యక్తులకు అనవసర వివరాలను తెలియపరచరాదని, ఓటీపీలు ఇతర సమాచారాన్ని వెల్లడించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ గౌడ్, ఆర్ఐ గణేష్,ఎ.ఎస్.ఐ. రామ్ ప్రసాద్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీతకు . ఆత్మీయ అభినందన సన్మానం......



జ్యోతి నగర్ ఎన్ టి పి సి డిసెంబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మాల మహానాడు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శనివారం సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీత దేవి స్రవంతిని జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పసుల రామ్మూర్తి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. దళిత సాహిత్య అకాడమీ న్యూఢిల్లీ వారి నుండి . దేవి స్రవంతి అవార్డు అందుకున్న సందర్భంగా .. ఈ కార్యక్రమం నిర్వహించారు. కన్నాల మాజీ ఎంపిటిసి గా పనిచేసి . ప్రజలకు సేవ చేయడమే కాకుండా వివిధ సేవా కార్యక్రమాల్లో సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొని తాను ఉచితంగా పేద విద్యార్థులకు విద్యను అందించిన సహాయం చేయడంలో ముందుండే గొప్ప వనిత భర్తకు తోడునీడగా ఉండి తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన భార్యాభర్తలిద్దరికీ అవార్డు రావడం సంతోషమని అన్నారు...ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ దేవి లక్ష్మీనరసయ్య, మహిళా జిల్లా అధ్యక్షురాలు దేవ భారతి... పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు కోల శ్రీనివాస్.. రాష్ట్ర కార్యదర్శి ఆరదేవకర్ణ... రాష్ట్ర . ప్రచార కార్యదర్శి గంట బబీత... భీమరపు కోటేశ్వరరావు.. దేవి లచ్చన్న.. శ్రీశైలం.. రాష్ట్ర కార్యదర్శి గాదం శ్రీను తదితరులుపాల్గొన్నారు.

## మా నాన్నను కాంగ్రెస్ అగౌరవపర్చింది

- సిడబ్ల్యూసిలో సంతాపం తెలపనేలేదు
- దివంగత ప్రణబ్ ముఖర్జీ కూతురు శర్మిష్టా ముఖర్జీ
- వేదికగా సూటిగా ప్రశ్నలు
- పివికి జరిగిన అవమానాన్ని మాత్రం ప్రశ్నించేదెవరు?





న్యూఢిల్లీ, డిసెంబర్28 అక్షరంన్యూస్)

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియల సమయంలో కాంగ్రెస్ పార్టీలో వివాదం చెలరేగింది. తన తండ్రి, మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీని కాంగ్రెస్ పార్టీ సరిగ్గా గౌరవించలేదని, ఆయన విషయంలో తీరని అన్యాయం చేశారని శర్మిష్టా ముఖర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. నిజానికి పివిని అధికారంలో ఉండి కాంగ్రెస్ నిరాదరించింది. మరణిస్తే మర్యాదలు పాటించలేదు. కాంగ్రెస్ కార్యాలయం ముందునుంచే పివి భౌతిక కాయాన్ని పంపించివేశారు. ఓ రకంగా చెప్పాలంటే అత్యంత నీచంగా అగౌరవపర్చిన తీరుచరిత్ర ఎన్నటికీ మరువదు. కానీ అధికారంలో ఉన్న బిజెపి మాత్రం అటు ప్రణబ్ ముఖర్జీని, ఇప్పుడు మన్మోహన్ సింగ్‌లను సమున్నతస్థాయిలో గౌరవించింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు శనివారం అధికారిక లాంఛనాలతో నిర్వహించడమే కాదు...రాష్ట్రపతి, ప్రధాని, మంత్రులు, ఉపరాష్ట్రపతి, స్పీకర్ అంతా హాజరౌ గౌరవాన్ని చాటుకున్నాన్నారు. ఏఐసీసీ ఆఫీస్ నుంచి నిగమ్ బోధ్ వరకు మాజీ ప్రధాని అంతిమయాత్ర జరిగింది. అనంతరం అక్కడే అంత్యక్రియలు నిర్వహించారు. ఆ ప్రదేశంలోనే స్మారకం నిర్మించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాసారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. కానీ తన తండ్రి విషయంలో కాంగ్రెస్ నేతలు ఉదాసీనంగా వ్యవహరించారని ప్రణబ్ ముఖర్జీ కూతురు షర్మిష్ట ఆరోపించారు. మన్మోహన్ విషయంలో చూపిన శ్రద్ధ, ప్రేమ, గౌరవం తన తండ్రి ప్రణబ్ ముఖర్జీ ఎందుకు చూపలేదని శర్మిష్ఠా ముఖర్జీ ప్రశ్నించారు. తన తండ్రి ప్రణబ్ ముఖర్జీ చనిపోతే కనీసం సీడబ్ల్యూసీ (అచిఅ) సమావేశం కూడా నిర్వహించకపోవడాన్ని ఆమె తప్పుపట్టారు. కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేసిన ప్రణబ్ ముఖర్జీ అనంతరం దేశానికి రాష్ట్రపతిగా సేవలు చేసినా ప్రయోజనం లేకపోయిందని మండిపడ్డారు. ప్రణబ్ ముఖర్జీకి నివాళులర్పించేందుకు సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహించి అధికారికంగా నివాళులు ఎందుకు అర్పించలేదని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. ప్రణబ్ ముఖర్జీ 2020లో మరణించారు. ఆ సమయంలో సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహించకపోవడంపై శర్మిష్టా ముఖర్జీ పలు విషయాలు లేవనెత్తారు. నివాళి అర్పించేందుకు సీడబ్ల్యూసీ భేటీ ఎందుకు నిర్వహించలేదని అడిగితే.. రాష్ట్రపతిగా చేసిన వారికి అలా చేయరని చెప్పి తనను తప్పుదోవ పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రపతులకు సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహించి సంతాపం తెలిసేపే ఆ సంప్రదాయం పాటించడం లేదని ఓ సీనియర్ కాంగ్రెస్ నేత తనకు చెప్పారని తెలిపారు. కానీ తన తండ్రి డైరీని చదివితే అది నిజం కాదని తెలిసిందని... గతంలో రాష్ట్రపతి కెఆర్ నారాయణన్‌కు నివాళులర్పించేందుకు సీడబ్ల్యూసీ భేటీ నిర్వహించినట్లు అందులో ఉందన్నారు. కనీసం శర్మిష్ట చిన్న విషయానికే ఆవేదన చెందారు. కానీ పివి విషయంలో కాంగ్రెస్ చేసిన దుర్మార్గానికి చరిత్ర ఎన్నటికీ క్షమించదు. చీమూ నెత్తురు ఉన్న ప్రజలు ఈ విషయం గురించి ఆలోచిస్తూనే ఉంటారు. పివి అంత్యక్రియలు హస్తినలో నిర్వహించకుండా అత్యంత అగౌరవంగా ఆయన భైతిక కాయాన్ని హైదరాబాద్‌కు పంపించిన వైనం దేశ ప్రజలు నేటికీ మరచి పోలేదు.

## నేడు గోదావరిఖని ఆర్యవైశ్య భవన్ లో ఉచిత కంటి చికిత్సల కోసం నిర్దారణ శిబిరం

జ్యోతి నగర్ ఎన్ టి పి సి డిసెంబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని ఆర్యవైశ్య భవన్లో ఈనెల 30న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని గోదావరిఖని లయన్స్ క్లబ్ స్ఫూర్తి అధ్యక్షులు నార్ల ప్రసాద్ కార్యదర్శి ఎం శ్రీనివాస్ కోశాధికారి కోదాటి ప్రవీణ్ పెద్దపల్లి జిల్లా లయన్స్ ఇంటర్నేషనల్ కంటి ఆపరేషన్ల నిర్వహణ కమిటీ చైర్మన్ సంధినేని గోపాలరావు తెలిపారు. కంటి సమస్యలు ఉన్న వారు ఈ శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఒకవేళ శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి ఉచితంగా బస్సు భోజనం సౌకర్యం కల్పించి ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నడుస్తున్న రేకుర్తి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందని వారు తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్నవారు ఈ శిబిరాన్ని ఉపయోగించుకొని పెద్ద ఎత్తున తరలిరావాలని వారు కోరారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ
- సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే ప్రక్రియను పరిశీలించిన అదనపు కలెక్టర్

ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 28 (అక్షరంన్యూస్)

ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు. శనివారం అదనపు కలెక్టర్ సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలో అధికారులు ఇందిరమ్మ యాప్ ద్వారా చేస్తున్న సర్వే ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులతో మాట్లాడుతూ, అధికారులు సర్వే సమయంలో అడిగిన సమాచారం, డాక్యుమెంట్లు, సర్వేకు వస్తున్నట్లు ముందస్తు సమాచారం అందించారా అని అడిగి తెలుసుకున్నారు. ఇంటికి వచ్చిన ఎన్యూమరేటర్లతో సహకరించి అడిగిన పూర్తి సమాచారం తెలపాలని, అప్పుడే సమాచార సేకరణ త్వరగా పూర్తవుతుందని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు రావడానికి వీలులేదని, లక్ష్యం మేరకు ప్రతిరోజూ సర్వే పూర్తి చేయాలని, ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలని, డాక్యుమెంట్ల ప్రకారం యాప్ లో ప్రతి కాలం సరిగ్గా పూరించాలని అధికారులకు సూచించారు. డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.





# జమిలి జపంలో నిజాలు మరుగు !

డిసెంబర్ 28, అక్షరంన్యూస్)

రాజకీయాల్లో ఉత్థానపతనాలు సహజం. ఎన్నికల్లో గెలుపోటములు కూడా అంతే సహజం. ఈ యేడాది జరిగిన ఎన్నికల్లో పలు పార్టీలు అలా లబ్ది పొందాయి. ఎపిలో చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగా జగన్..అసమర్థ విధానాలతో ఓటమి చెందారు. కనీసం పోటీ కూడా ఇవ్వలేక పోయారు. అయినా ఆయనలో ఆత్మపరిశీలన జరగడం లేదు. ఎందుకు ఓడామన్నది తర్కించడం లేదు. అయితే జనసేన అనూహ్యంగా ప్రజల్లో దూసుకుని వచ్చింది. ఇప్పుడు ఓ రకంగా ప్రత్యమా÷-నాయ నేతగా పవన్ కళ్యాణ్ ఎదిగారు. డిప్యూటి సిఎంగా సమస్యలపై ఆయన స్పందిస్తున్న తీరు కూడా ప్రజల్లో మంచి పేరును తీసుకుని వస్తోంది. అలాగే తెలంగాణలో కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ఒక్కటంటే ఒక్క పార్లమెంట్ సీటు కూడా గెల్చుకోలేక పోయింది. ఇది కూడా ఆ పార్టీ అనుసరించిన మూర్ఖ నిర్ణయాల కారణంగానే అని చెప్పవచ్చు. అసెంబ్లీ ఎన్నికల నుంచి పార్లమెంట్ ఎన్నికలు వచ్చేసరికి బిఆర్ఎస్ ప్రజల్లో పూర్తిగా నిస్తేజం పొందింది. అయితే ఆరుసీట్లతో బిజెపి పంటపండింది. ఇక దేశ రాజకీయాల్లోకి పరికిస్తే ఓ రకంగా కాంగ్రెస్ మళ్లీ కొంత పుంజుకోగలిగింది. విపక్షస్థాయికి ఎదిగింది. ఈ ఎన్నికల్లో అధికారం తమదే అని భావించినా..రాహుల్ నాయకత్వం పట్ల ప్రజల్లో అప్పుడే నమ్మిక కుదరలేదు. అయితే చెల్లి ప్రియాంక ను మాత్రం ఎంపిగా గెలిపించుకున్నారు. అలాగే ప్రతిపక్షనేత హోదాతో రాహుల్ ఓ పెద్దపదవినే అందుకునే అదృష్టం ఈ యేడాది కలిగింది. ఇకపోతేమరోమారు ప్రధాని పదవి చేపట్టిన మోడీ చావుతప్పి కన్ను లొట్టపోయినట్లుగా గెలిచారు. అధికార పీఠానికి దూరమయినా..ఎన్డీఎ పక్షాల మద్దతుతో ప్రధాని కాగలిగారు. ఆయన అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు ప్రజల నడ్డి విరుస్తున్నాయి. అందుకే బిజెపిపై ప్రజల్లో వ్యతిరేకత వస్తోంది. అయినా దీనిని మోడీ కానీ, బిజెపి కానీ గుర్తించడం లేదు. మోడీ ఆర్థిక విధానాలు, జిఎస్టీ దాడులు ఇలాగా సాగితే జమిలి ఎన్నికలు పెడితే బిజెపి ఊడ్చిపెట్టుకుపోవడం ఖాయం. ఇలా రాజకీయ రంగం విషయాని కొస్తే 2024 కొందరికి మధురస్మృతులను మిగిలిస్తే.. మరికొందరికి ఎప్పటికీ మర్చిపోలేని అనుభవాలను నేర్పింది. అహంకారంతో వ్యవహరిస్తే ఎలా ఉంటుందో ప్రజలు నాయకులకు రుచి చూపించారు. ఏదైనా ఏకపక్ష నిర్ణయాలు ప్రజాస్వామ్యంలో మంచిదికాదనే సందేశాన్ని ప్రజలు ఇచ్చిన సంవత్సరంగా 2024 మిగిలిపోతుంది. అయితే ఇదే సందర్భంలో జమిలి ఎన్నికలపై ఈ





యేడు కసరత్తు మొదలయ్యింది. జమిలి ఎన్నికల నిర్వహణ మంచిదే అయినా..రాజకీయ సంస్కరణలు లేకుండా జమిలి ఎన్నికలు నిర్వహించినా లాభం ఉండబోదు. ప్రధానంగా రాజకీయ నేరాలకు అడ్డుకట్ట పడాలి. నేరస్థులు రాజకీయంగా లబ్దిపొందుతున్న వేళ..అలాంటి వారు రాజకీయాల్లో అడుగిడకుండా చేయాలి. ఇకపోతే


ఏటా ఎన్నికల్లో డబ్బు ప్రమేయం పెరిగిపోయింది. రాజీయాలను నల్లడబ్బు ప్రభావం చేస్తోంది. వ్యాపార వేత్తలు, చీకటి వ్యాపారులు రాజకీయాలను శాసిస్తున్నారు. గూండాలు, రైడీలు ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా గెలుపొందుతున్నారు. సామాన్యుడు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి లేకుండా పోయింది. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకుంటున్న భారత్‌లో ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతోంది. విఎంత ఖర్చుపెట్టయినా ఎన్నికైతే అధికార పార్టీలోకి ఫిరాయించి డబ్బు సంపాదించవచ్చనే ధోరణి కనిపిస్తోంది. పార్టీ ఫిరాయింపులు విచ్చలవిడిగా మారయి.

చట్టంతో అడ్డుకట్ట వేయలేకపోతున్నాం. అందుకే ఇక్కడి నుంచే సంస్కరణ మొదలు కావాలి. ఎంపీ అయినా, ఎమ్మెల్యే అయినా పార్టీ మారిన వెంటనే వారి సభ్యత్వం ఎవరి ప్రమేయం లేకుండా తక్షణం రద్దయిపోయేలా చట్టం లో సంస్కరణ రావాలి. దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించడమే సర్వరోగ నివారిణి అంటున్న, మోడీ ముందుగా ఇలాంటి సంస్కరణు చేపడితే దేశంతో పాటు ప్రపంచం కూడా హర్షిస్తుంది. అలాగే వరుసగా గెలవడం అన్నది ఓ రికార్డుగా ప్రచారం చేసుకుంటున్నారు. అలా కాకుండా ఒక్కరికి రెండుసార్లు మాత్రమే అవకాశం అన్న చట్టం రావాలి. లేకుంటే గాందీ కుటుంబం, కెసిఆర్ కటుఉంబం, చంద్రబాబు కటుఉం, లాలూ, ములాయం కుటుంబాలే రాజ్యమేలుతుంటాయి. లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి జమిలి ఎన్నికలు నిర్వహిస్తే ఖర్చు తగ్గుతుందని, అభివృద్ధిపై దృష్టి సారించవచ్చని, శాంత్రిభద్రతల సమస్యలు ఉండదని కేంద్ర ప్రభుత్వం వాదిస్తోంది. కానీ జమిలి ఎన్నికలు జరిగినప్పటికి లోక్‌సభ, శాసనసభలు ముందే రద్దు కావనే గ్యారంటీ ఏమిటని రాజకీయ విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడితే ఏదైనా సాధ్యమే. ఎన్నికల్లో ధనబలం నిరోధించేలా, ఒక్కరే పలుమార్లు ఎన్నికయ్యేలా ఉన్న వెసలుబాటును తొలగించాలి.

ఇలాంటి ఎన్నికల సంస్కరణలు తక్షణావసరం అని గుర్తించాలి. పారదర్శకమైన పాలనకు బాటలు వెయ్యాలంటే జమిలితో పాటే, ఎన్నికల విధానాన్ని సంస్కరించాల్సి ఉంది. లెక్కకు మించిన కుంభకోణాలతో కోటానుకోట్లు కొల్లగొట్టిన నేతలు చట్టసభల్లో శాసననిర్మాతలుగా మన కళ్లముందే నిలబుడుతున్నారు. చట్టసభల్లో నేరచరితగలవారు, నేరారోపణలు ఎదుర్కొంటున్నవారు 25 నుంచి 50 శాతానికి ఎగబాకారు. నేరస్తులు ఎన్నికల్లో పోటీ చేయకుండా ముందుగా అడ్డుకట్ట పడాలి. అలాగే ఒక్కరే జీవితాంతం ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో తిష్టవేయకుండా చూడాలి. చట్టసభల్లో నేరస్థులకు తావులేకుండా చేయాలన్న సుప్రీం సూచనలు శిరోధార్యం కావాలి. ఎన్నికల వ్యవస్థని సమూలంగా ప్రక్షాళించాలి. ప్రజాస్వామ్య వ్యవస్థని కంటికి రెప్పలా సర్వ స్వతంత్రంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించే బలమైన అధికారం ఉన్న ఎన్నికల కమిషన్ రావాల్సి ఉంది. కఠినమైన ఎన్నికల సంస్కరణలు అమలు చేసి, ప్రజల్లో భారతీయ ఎన్నికల వ్యవస్థపై నమ్మకాన్ని పునరుద్ధరించాలి. అప్పుడే జమిలి ఎన్నికలకు వెళితే అర్థం ఉంటుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో రాజకీయం చేస్తున్న వారంతా నిజాయితీగా ఆలోచన చేయాలి. లేకుంటే ప్రజలు ఏదో ఒక సమయంలో వారికి వాతలు పెట్టడం ఖాయం.


# 'ఆర్‌ఆర్‌ఆర్: బిహైండ్ అండ్ బియాండ్'

**మేకింగ్ టీమ్‌ను అభినందించిన రాజమౌళి**




'ఆర్‌ఆర్‌ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' కోసం వర్క్ చేసిన టీమ్‌ను ఉద్దేశించి అభినందిస్తూ..దర్శకుడు రాజమౌళి తాజాగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. టీమ్ పనితనాన్ని ఆయన మెచ్చుకున్నారు. అందరూ అద్భుతంగా పని చేశారని అన్నారు. 'దాదాపు 13 ఏళ్ల క్రితం ప్రదీప్‌ను కలిశా. ఒక అభిమానిగా అతడు నాకు అప్పుడు తెలుసు. ఈరోజు ప్రదీప్‌తోపాటు వాల్స్ అండ్ ట్రెండ్స్‌లోని అతడి టీమ్ 'ఆర్‌ఆర్‌ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' కోసం ఎంతో వర్క్ చేశారు. మరో ఫ్యాన్ గర్ల్ శిరీష, వంశీ మంచి టాలెంట్ ఉన్న ఎడిటర్లు. 20టీబీ డేటాలో సరైన ఫుటేజ్‌ను కనుగొనడం అంత సులభమైన విషయం కాదు. సినిమా కంటే డాక్యుమెంటరీ చాలా ఎమోషనల్‌గా ఉందని వస్తోన్న ప్రశంసలే వారి ప్రతిభకు నిదర్శనం. టీమ్ విషయంలో చాలా గర్వంగా ఉన్నా. వీళ్లందరూ మరెన్నో ఉన్నత శిఖరాలను అందుకోవాలని కోరుకుంటున్నా' అని రాజమౌళి పేర్కొన్నారు. భారతీయ సినిమా ఖ్యాతిని ప్రపంచదేశాలకు వ్యాప్తి చేసిన చిత్రం 'ఆర్‌ఆర్‌ఆర్' . రామ్‌చరణ్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో దర్శక ధీరుడు రాజమౌళి తెరకెక్కించిన ఈ చిత్రం 2022లో విడుదలై ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లు రాబట్టిన విషయం తెలిసిందే. ప్రతిష్టాత్మకంగా భావించే ఆస్కార్ (నాటు నాటు పాటకు) అవార్డు కూడా సొంతం చేసుకుంది. ఈ సినిమా చిత్రీకరణ విశేషాలను తెలియజేస్తూ ఇటీవల చిత్రబృందం 'ఆర్‌ఆర్‌ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' అనే డాక్యుమెంటరీ సిద్ధం చేసింది. తాజాగా ఇది నెట్‌ఫ్లిక్స్ వేదికగా విడుదలైంది. సినిమాలోని కీలక సన్నివేశాల చిత్రీకరణ, షూటింగ్‌లో చోటుచేసుకున్న సరదా మూమెంట్స్, నటీనటులు, దర్శక నిర్మాతల అనుభవాలతో ఈ డాక్యుమెంటరీ రూపుదిద్దుకుంది. దీనిని చూసిన ప్రతిఒక్కరూ టీమ్‌ను ఎంతగానో మెచ్చుకుంటున్నారు. సినిమాతో పోలిస్తే డాక్యుమెంటరీ ఎంతగానో మనసుని హత్తుకుందని పలువురు పేర్కొంటున్నారు. అంతేకాకుండా, డాక్యుమెంటరీ విభాగంలో ఇది కనుక ఆస్కార్‌కు వెళితే తప్పకుండా అవార్డు వస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## చరిత్ర సృష్టించిన సామ్ కోన్‌స్టాస్!




ఆస్ట్రేలియా అరంగేట్ర ప్లేయర్ సామ్ కోన్‌స్టాస్(65 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 60) చరిత్ర సృష్టించాడు. టెస్ట్ క్రికెట్‌లో ఆసీస్ తరఫున హాఫ్ సెంచరీ సాధించిన రెండో అతి పిన్న వయస్కుడిగా నిలిచాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో మెల్‌బోర్న్ వేదికగా గురువారం ప్రారంభమైన నాలుగో టెస్ట్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన సామ్ కోన్‌స్టాస్.. అసాధారణ బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. తొలి మ్యాచ్‌లోనే ఏమాత్రం బెరుకు లేకుండా భారత బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో మెల్‌బోర్న్ వేదికగా గురువారం ప్రారంభమైన నాలుగో టెస్ట్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన సామ్ కోన్‌స్టాస్.. అసాధారణ బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. తొలి మ్యాచ్‌లోనే ఏమాత్రం బెరుకు లేకుండా భారత బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఈ క్రమంలో 52 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 19 ఏళ్ల 85 రోజుల వయసులో కోన్‌స్టాస్ ఆసీస్ తరఫున హాఫ్ సెంచరీ సాధించాడు. ఇయాన్ క్రైగ్ 17 ఏళ్ల 240 రోజుల వయసులోనే హాఫ్ సెంచరీ సాధించి ఆసీస్ అతి పిన్నవయస్కుడిగా కొనసాగుతున్నాడు. భారత్‌పై అరంగేట్రంలోనే హాఫ్ సెంచరీ బాదిన పిన్న వయస్కుడిగా సామ్ కోన్‌స్టాస్ నిలిచాడు. పాకిస్థాన్ బ్యాటర్లు ముస్తాక్ మహమ్మద్, షాహిద్ అఫ్రిది మాత్రమే భారత్‌పై అరంగేట్ర మ్యాచ్‌ల్లో హాఫ్ సెంచరీలు నమోదు చేశారు. అయితే 20 ఏళ్ల లోపు వయసులోనే భారత్‌పై అరంగేట్ర మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ బాదిన బ్యాటర్‌గా సామ్ కోన్‌స్టాస్ నిలిచాడు.నాథన్ మెక్‌స్వీని స్థానంలో ఓపెనర్‌గా బరిలోకి దిగిన సామ్ కోన్‌స్టాస్ అసాధారణ బ్యాటింగ్‌తో చెలరేగాడు. తొలి వికెట్‌కు 89 పరుగులు జోడించాడు.

# చిత్రోదయం

## సిఎం మీటింగ్‌తో అపోహలు తొలగిపోయాయి

### సమాజానికి ఉపయోగపడే వీడియోలుచేయడంలో తప్పలేదు: తమ్మారెడ్డి



ఇండస్ట్రీకి, ప్రభుత్వానికి మధ్య గ్యాప్ వచ్చిందనే అపోహ సిఎంతో జరిగిమీటింగ్‌తో తొలగిపోయిందని నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ అన్నారు. అది బెస్ట్ మీటింగ్ అని అక్కడికి వెళ్లినవాళ్లు నాతో చెప్పారు. ఫిల్మ్ ఛాంబర్ తరఫున మేము గతంలో ప్రభుత్వాన్ని కలిశాం. గద్దర్ అవార్డుల విషయంలో కొన్ని సలహాలిచ్చాం. గతంలో మేము కూడా కొన్ని సినిమాలకు బెనిఫిట్ షోలు వేశాం. కానీ, ఉచితంగా ప్రదర్శించాం. ప్రస్తుతం ఆ పరిస్థితి మారిపోయింది. దీని గురించి ప్రేక్షకులు, నిర్మాతలు ఆలోచించాలి. తాజాగా విడుదలైన 'పుష్ప2' అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది. అంటే మనం ఇప్పటికే ఇంటర్నేషనల్ స్థాయికి చేరాం. అన్ని భాషల్లో సినిమాలు తీస్తున్నాం. ప్రేక్షకులను అలరిస్తున్నాం అన్నారు. చిత్ర పరిశ్రమలో చోటుచేసుకుంటున్న పరిణామాలపై ఫిల్మ్ ఛాంబర్ మాజీ అధ్యక్షుడు, నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ మీడియాతో మాట్లాడారు. తాజాగా సినీ ప్రముఖులు సీఎంను కలవడం గురించి మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టే అవగాహన కార్యక్రమాలపై నటీనటులందరూ వీడియోలు చేయాలని కోరారు. అందరినీ సమన్వయ పరచడానికే ఫిల్మ్ ఛాంబర్ ఉంది. తాజాగా సినీ ప్రముఖులంతా ప్రభుత్వాన్ని కలిశారు. ఎఫ్‌డీసీ ఛైర్మన్ తరఫున వెళ్లారు. తాజాగా జరిగిన మీటింగ్‌లో వాళ్లు సినిమాల గురించి మాట్లాడలేదు. ఇండస్ట్రీ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి మరింత సహకారం కోరడానికి వెళ్లారు. ప్రభుత్వం చేపట్టే అవగాహన కార్యక్రమాలకు మన హీరోలందరూ సపోర్ట్ చేస్తూనే ఉన్నారు. అది మన డ్యూటీ. మనం సినిమాతో డబ్బులు సొంతం చేసుకుంటున్నప్పుడు సమాజానికి ఎంతోకొంత ఉపయోగపడే వీడియో చేయడం తప్పులేదు. సినిమాల రిలీజ్ సమయంలోనే కాదు ఎప్పుడూ సమాజానికి ఉపయోగపడే పనులు చేస్తూనే ఉండాలని నా అభిప్రాయం. లంచం తీసుకొని టికెట్ ధరలు పెంచారని వచ్చిన వార్తల గురించి ఇండస్ట్రీ ప్రముఖులతో సీఎం మాట్లాడినట్లు సమాచారం. ఇండస్ట్రీ వాళ్లకు గవర్నమెంట్ దగ్గరకు తరచూ వెళ్లాల్సిన అవసరం లేదు. ఏదైనా సమస్యలు ఉన్నప్పుడే కలుస్తాం. 'గతంలో చెన్నై నుంచి ఇండస్ట్రీ హైదరాబాద్ రావడానికి 40 ఏళ్లు పట్టింది. ఇక్కడి నుంచి మరోచోటకు వెళ్లాలన్నా అంత సమయమే పడుతుంది. చిరంజీవి కుటుంబం నుంచి మీటింగ్‌కు ఎవరూ ఎందుకు వెళ్లలేదో నాకు తెలియదు. బహుశా వారికి ఏమైనా ముఖ్యమైన పనులు ఉన్నాయేమో. ఇండస్ట్రీలో ఉన్న వారందరూ నాకు పిల్లలతో సమానం. అల్లు అర్జున్‌కు నేషనల్ అవార్డు వచ్చినప్పుడు సంతోషించాను. అలానే సంధ్య థియేటర్ ఘటనపై కూడా తాజాగా నా అభిప్రాయాన్ని చెప్పాను. నా ఉద్దేశం ఎవరినీ బాధపెట్టడం కాదు. నా పిల్లలతో సమానం కాబట్టి వాళ్ల గురించి మాట్లాడతాను. కొందరి మాట వింటే భవిష్యత్తు బాగుంటుంది. మరి కొందరికి దూరంగా ఉండండి అని చెప్పడానికి ప్రయత్నం చేస్తుంటాను' అని తమ్మారెడ్డి భరద్వాజ చెప్పారు.

# క్రీడోదయం

### ఆస్ట్రేలియా గడ్డపై తెలుగోడి

## వైల్డ్ ఫైర్ బ్యాటింగ్





ఇది సెంచరీ కాదు పుష్పా.. అంతకుమించి.. ఆస్ట్రేలియా గడ్డపై తెలుగోడి వైల్డ్ ఫైర్ బ్యాటింగ్ పవర్ ఇది. హాఫ్ సెంచరీ తర్వాత పుష్ప స్టయిల్‌లో తగ్గేదే లేదంటూ సెలబ్రేషన్స్ చేసుకున్న నితీశ్ కుమార్ రెడ్డి... సెంచరీ చేశాక.. .సలార్‌లో ప్రభాస్‌ని ఇమిటేట్ చేస్తూ సెలబ్రేట్ చేసుకున్నాడు మెల్‌బోర్న్ టెస్ట్‌లో అద్భుతమైన శతకంతో మెరిసిన నితీశ్ కుమార్ రెడ్డి ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరినీ గర్వపడేలా చేశాడు. విశాఖకు చెందిన నితీష్.. 21 ఏళ్ల 214 రోజుల వయసులోనే ఆసీస్ గడ్డపై సెంచరీ సాధించాడు. తద్వారా ఆసీస్ గడ్డపై సెంచరీ సాధించిన మూడో అత్యంత పిన్న వయస్కుడైన భారత క్రికెటర్‌గా రికార్డుల్లోకెక్కాడు. క్రికెట్ దిగ్గజం? సచిన్ 18 ఏళ్ల 253 రోజుల వయసులో ఆసీస్ గడ్డపై సెంచరీ సాధించగా.. రిషబ్ పంత్ 21 ఏళ్ల, 91 రోజుల వయసులో ఆస్ట్రేలియాలో శతకొట్టాడు. భారత క్రికెట్‌లో సరికొత్త ధృవ తార అవతరించింది. నితీశ్ కుమార్ రెడ్డి రూపంలో టీమిండియాకు మరో ఆణిముత్యం దొరికాడు. మెల్‌బోర్న్ టెస్ట్‌లో జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు బరిలోకి దిగిన నితీశ్.. సహచరుడు వాషింగ్టన్ సుందర్‌ను సమన్వయపరుచుకుంటూ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. బాక్సింగ్ డే టెస్ట్‌లో నితీశ్ చేసిన సెంచరీ ఆషామాషీ సెంచరీ కాదు. భారత క్రికెట్ అభిమానులకు ఈ సెంచరీ ఎప్పటికీ గుర్తుంటుంది. అరంగేట్రం సిరీస్‌లోనే సూపర్ సెంచరీతో మెరిసిన నితీశ్ విశ్వవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానుల మన్ననలందు కుంటున్నాడు. నితీశ్ ఆగమనంతో భారత క్రికెట్ సరికొత్త ధృవ తార అవతరించిందని క్రికెట్ విశ్లేషకులు చర్చించుకుం టున్నారు. సునీల్ గవాస్కర్ లాంటి దిగ్గజం నితీశ్ సెంచరీని అద్వితీయమైనదిగా అభివర్ణించాడు. ఆసీస్ సిరీస్‌లో నితీశ్ ఆది నుంచి అద్భుతంగా ఆడుతున్నాడు. ఈ సిరీస్‌లో నితీశ్ బ్యాట్‌తో పాటు బంతితోనూ రాణించాడు. నితీశ్.. ఈ సిరీస్‌లో భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా కొనసాగుతున్నాడు.

ఈ సెంచరీతో నితీశ్ ఆసీస్ గడ్డపై సరికొత్త చరిత్ర సృష్టించాడు. భారత్ తరఫున ఎనిమిదో స్థానంలో బరిలోకి దిగి సెంచరీ చేసిన తొలి ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ నాలుగో మ్యాచ్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా పునరాగనం చేసింది. తెలుగబ్బాయ్ నితీష్ కుమార్ రెడ్డి సెంచరీతో మెల్‌బోర్న్ టెస్ట్‌లో భారత జట్టు ఫాలో ఆన్‌ను తప్పించుకోవడమే కాకుండా.. మూడో రోజు దాదాపుగా బ్యాటింగ్ చేసింది. దీంతో ఈ టెస్ట్ ఫలితం డ్రాగా ముగిసే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. ప్రస్తుతం భారత జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 9 వికెట్లకు 358 పరుగులు చేసింది. భారత జట్టు ఇంకా 116 పరుగుల వెనుకంజలో నిలిచింది. నితీష్ రెడ్డి, మహ్మద్ సిరాజ్ అజేయంగా నిలిచారు. టెస్టు కెరీర్‌లో తొలి సెంచరీ పూర్తి చేసుకున్న నితీష్ రెడ్డిపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఇది కేవలం సెంచరీ కాదని, భారత జట్టు మ్యాచ్‌లో రీఎంట్రీ చేసేలా చేస్తోందంటూ ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే నితీష్ రెడ్డి కూడా తన తొలి టెస్ట్ సెంచరీని ప్రత్యేకంగా సెలబ్రేట్ చేసుకున్నాడు. ముందుగా హాఫ్ సెంచరీ పూర్తి చేసిన వెంటనే పుష్ప స్టైల్‌లో బ్యాట్ తిప్పిన నితీష్ రెడ్డి.. అనంతరం సెంచరీతో మరో అడుగు ముందుకేసి ట్రావిస్ హెడ్‌కు గట్టి కౌంటర్‌గా వైల్డ్ సెలబ్రేషన్స్ చేసుకున్నాడు. సెంచరీ పూర్తి చేసిన వెంటనే నితీష్ రెడ్డి.. నేలపై మోకాళ్లపై కూర్చుని, తన బ్యాట్‌ను నేలపై ఉంచి, దానిపై హెల్మెట్‌ను పెట్టి సంబరాలు చేసుకున్నాడు. అలాగే, ఆకాశం వైపు చూస్తూ దేవునికి కృతజ్ఞతలు తెలుపుతూ కనిపించాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609